ప్రజాశక్తి

Vol. 2, no. 17

(May. 5, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 17

(May. 5, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

వెల : 0-2-0

PRAJASAKTI

ప్రజాశక్తి

Regd. No. M. 4486.

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తమ్మెల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

అంతర్జాతీయ పార్టీగాం
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 5-5-43 బెజవాడ | సంచిక 17

జమీందారీ చెరువుల మరమ్మతులు

కొత్త బిల్లును బలపరచండి

ది 27-8-38 ఆంధ్ర రైతు ఉద్యమంలో చరిత్రాత్మకమైన దినం. ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం తరపున, శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, చలసాని వాసుదేవరావుగార్ల నాయకత్వాన, రాష్ట్ర రైతు రక్షణ యాత్రాదళం మద్రాసు ప్రభుత్వానికి రైతుల అత్యవసర కోర్కెల ప్రణాళికను సమర్పించిన దినం అది. అందులో ఈ కోర్కె ఉన్నాయి: "ఎస్టేట్లలో పాడైవున్న జలాధారాలన్నింటినీ ప్రభుత్వమే మరమ్మతులు చేయించాలి. ఆఖర్చులను జమీందారులనుండి వసూలు చేసుకోవాలి. పిమ్మట ఆ చెర్వులను పంచాయతీ బోర్డుల - స్వాధీనంలో ఉంచాలి.

"ఈ జలాధారాలను ఇకముందు సరియైన స్థితిలో ఉంచుటకై ఇర్రిగేషన్ ఫండును ఏర్పాటుచేయాలి. ఈ ఫండును వసూలు చేయుటకై పంచాయతీల కధికారమివ్వాలి." ఈప్రణాళికలోని కోర్కెలపై అప్పటి రెవిన్యూ మంత్రి ప్రకాశంగారు, ఇందులో అసాధ్యమైన కోర్కెలేవీలేవు, అని ఆనాడే అన్నమాటలు ఇంకా చెవుల్లో మ్రోతలెడుతూవున్నాయి.

ఆందోళన - ప్రకాశం కమిటీ

రైతుకు - జమీందారుకు మధ్యగల సంబంధాలను నిర్వచించేందుకు ఎస్టేట్సు లాండు ఆక్టు వుంది. కాని ఆ చట్టం చేయబడునాటికి (1908) జమీందార్ల ప్రాబల్యంలో, శాసనసభ ఉండుటచే చట్టం పూర్తిగా జమీందార్లకు అనుకూలంగా తయారైంది. ముఖ్యమైన కొన్ని విషయాలలో సంబంధాలు సరిగా నిర్వచించ బడనేలేదు. ఉదా:- అడవులు, జలాధారాలు మొదలైన వాటినిగూర్చి ఆక్టులో చాలా అస్పష్టంగా ఉంది. ఏవిధంగా లా కోర్టులు తీర్పులనిస్తే ఆవిధంగా చలామణీ అయ్యేది. అందుచేతనే రైతు-జమీందార్ల మధ్య సంబంధాలను నిర్వచించడానికి ఒక సమగ్రమైన చట్టాన్ని చేయాలని ఆంధ్ర రైతాంగమంతా కోరుతూవచ్చింది. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రణాళికకూడా దానినే కోరింది. ఈఆందోళన ఫలితంగానే ప్రకాశం కమిటీ ఏర్పడింది.

ప్రకాశం కమిటీ తమ రిపోర్టులో చెప్పిందేమిటి? "జాతీయ జీవనంలో నీటిపారుదల విధానం ఒకభాగం. జమీందార్లు ఆ జలాధారాలను సరియైన స్థితిలో ఉంచాలి. జమీందార్లు జలాధారాలయెడ తమ బాధ్యతలను నిర్వహించకపోతే, ప్రభుత్వమే స్వయంగా జలాధారాలను బాగుచేయాలి. కొత్తవాటిని నిర్మించాలి." ఈ విధంగా ప్రకాశం కమిటీ రైతుసంఘాల కోర్కెను పూర్తిగా బలపరిచింది.

ఇటీవలి ఆందోళన

ఇటీవల ఆహారసమస్య ఫలితంగా ఏర్పడ్డ క్లిష్ట పరిస్థితులను తొలగించుటకై అధికాహారోత్పత్తికి పూనుకోవలని వచ్చింది. అందుకై మొట్టమొదటగా కావలసింది ఎస్టేట్లలో లక్షలకొలది ఎకరాల బంజర్లను సాగులోకి తేవటం; జలాధారాలను బాగుచేయించి, ఉన్న సాగులనైనా అభివృద్ధి చేయటం. ఇందులకై అన్ని జిల్లాలలోనూ రైతుసంఘాలు ఆందోళన సాగించినవి. చివరకు ప్రభుత్వం ఎస్టేట్లలోని చెరువుల పరిశీలనకై తనిఖీ ఉద్యోగులను నియమించింది. తనిఖీ ఉద్యోగులు ఏమి రిపోర్టులు పంపారో పెరుమాళ్ళ కెరుకగాని, రైతుల నెవ్వరినీ కనుక్కోలేదు. తిరిగి రైతుసంఘాల ఆందోళన ఫలితంగా, కృష్ణాజిల్లాలో షుమారు 40 చెరువుల మరమ్మతుకై కలెక్టరు నోటీసు లివ్వవలసివచ్చింది. కాని ఆ ప్రయత్నాలు చాలనందుననే నేడు ప్రభుత్వం ఈబిల్లును చేయవలసి వస్తోంది. ఎంతో విలువగలకాలం వృధా అయిపోయినా, ఈనాటికైనా ప్రభుత్వం ఒకప్లానుతో ముందుకు రావటం సంతోషించదగ్గ విషయం.

బిల్లులోని విషయాలు

బిల్లును తేవటంలో ఈ క్రింది ఉద్దేశాలను ప్రభుత్వం తెలియజేసింది.

ఈ నాటి క్లిష్ట పరిస్థితులలో ఆహార పదార్థాలను ఎక్కువగా పండించాలి. అందులకై జలాధారాలు సరియైన స్థితిలో ఉండాలి. రాష్ట్రంలో 5 వ వంతై, 130 లక్షల ఎకరాలను గల్గిన ఎస్టేట్లలో జలాధారాలు పాడై అధమ స్థితిలో వున్నాయి. ఎస్టేట్సు లాండు ఆక్టుక్రింద రైతులు మరమ్మతులు చేయించుకోవచ్చునుగాని, అజ్ఞానంవల్లనూ, జమీందారుకు ఏం కోపం వస్తుందో అనే భయంవల్లనూ, ఆ చట్టాల్ని ఉపయోగించుకోలేదు. పైగా ఆ తతంగం చాలా తికమకలతో కూడుకొన్నది. కాబట్టి ప్రభుత్వమే స్వయంగా, ప్రైవేటు భూములలోని జలాధారాలను మరమ్మతుచేయుటకూ, అభివృద్ధిపర్చుటకూ, కొత్తవి నిర్మించుటకూ పూనుకొంటోంది.

బిల్లులో వున్న విషయా లివి:

(1) సెక్షను 2 ప్రకారం ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల స్వాధీనంలోవున్న జలాధారాలనుమరమ్మతు చేయించవచ్చు: కొత్త జలాధారాలను నిర్మించవచ్చు; ప్రభుత్వజలాధారాలనుండి ఈ జలాధారాలకు నీటిని సప్లయి చేయవచ్చు.

(2) సెక్షను 3 ప్రకారం ఈ పనులకైన ఖర్చులను జమీందార్లనుండే ప్రభుత్వం వసూలు చేసుకుంటుంది. కాని జలాధారాలు అభివృద్ధి చేయబడ్డప్పుడు కొత్తవి నిర్మించబడ్డప్పుడు, వాటిక్రింది రైతులపై జమీందారు ఎస్టేట్సు లాండు ఆక్టు సెక్షను 30 (2)ను బట్టి శిస్తును హెచ్చు చేసికోవచ్చును. ప్రభుత్వ జలాధాలాలనుండి నీటిని సప్లయి చేసినప్పుడు ప్రభుత్వం నీటి శిస్తును తీసుకొనవచ్చును. రైతు నీటిని తీసుకొన నిరాకరించుటకు వీలులేదు.

(3) సెక్షను 5 ప్రకారం, ఈ ఖర్చులను ప్రభుత్వం శిస్తు బకాయీలవలె వసూలు చేసికొంటుంది.

(4) సెక్షను 11 ప్రకారం ఈ చట్టాన్ని విపుల పరుస్తూ ప్రభుత్వం రూల్సు చేయవచ్చును.

(5) సెక్షను 5 ప్రకారము ఈచట్టంక్రింద జరిగే పనులపై ఏ లాకోర్టుకుఅధికారం లేదు.

బిల్లుకు సవరణలు

బిల్లు మొత్తంమీద బాగానే వుంది. ఎంతోకాలం నుండి రైతుసంఘాలు కోరుతూవున్న కోర్కె ఈ నాటికి ఈ బిల్లు రూపం దాల్చింది. కాని ఈబిల్లులో కొన్ని సవరణలు జరుగవలసి యున్నవి.

(1) ఈ చెరువులపైపెత్తనం ఇర్రిగేషన్ పంచాయితీలస్వాధీనం చేయాలి. ఆ పంచాయితీలు రైతుల నుండే, రైతులచేతనే ఎన్నుకోబడాలి.

(2) ఇకముందు ఈ చెరువుల సంరక్షణకై ఇర్రిగేషన్‌ఫండును ఏర్పాటుచేయాలి. ఆ ఫండును జమీందారునుండి వసూలుచేయాలి. ఆ ఫండు పంచాయితీల స్వాధీనంలో వుండాలి.

(3) జమీందారు శిస్తులను హెచ్చు జేసుకుంటానికి వీలుండరాదు. జలాధారములపై పూర్తి హక్కులు రైతులవేనని ప్రకాశం కమిటీ రిపోర్టులో కూడా చెప్పబడింది. కాని, ప్రభుత్వం శిస్తులను హెచ్చు చేసుకొను అధికారమే యివ్వదలిస్తే, ఏపక్షంలోనూ, ఆ దేరకం జలాధారాలక్రింద ప్రభుత్వంవసూలు చేయు శిస్తురేట్లకు మించియుండగూడదు. ఆవిధంగాఎస్టేట్సు లాండు ఆక్టునుకూడా సవరించాలి.

(4) కొత్త జలాధారాలను సాగుకు లాయకైన భూములున్నచోట్ల తప్పక తవ్వించాలి. ఆ భూములన్నింటినీ పట్టాలపై లేద రైతులకు, కూలీలకు ఇప్పించాలి.

(5) జలాధారాల మరమ్మతు విషయంలో ఎస్టేట్సు లాండు ఆక్టు, సెక్షను 138 ని బట్టికూడా వర్తించాలి. ఈ పై సవరణలు బిల్లులోచేయబడిననేగాని, చెరువులు ఇకముందు నాదురస్తుకాకుండా ఉండటంగాని, బంజర్లు సాగులోనికి రావటంగాని, జరగదు.

రైతుల కర్తవ్యం

ఈ బిల్లు ప్రజాభిప్రాయం కొరకు ప్రకటింపబడింది. 5-6-43 లోగా ప్రభుత్వానికి వచ్చు సూచనలు మాత్రమే తీసికోబడును. ధన బలం, వాక్బలం కగ్గిన జమీందార్లు వ్యతిరేక ఆందోళనను చేసి, ఈ బిల్లును పురిట్లోనే సంధి కొట్టించవచ్చును. ఇదివరలో మారుటోరియం బిల్లు, ఋణనివారణచట్టం, మున్నగు వాటి విషయంలో మన అశ్రద్ధవల్లనే ఆశయాలు ఎందుకూ పనికి రానివిగా తయారైనాయి. అందుచే మనం మేల్కొని, గ్రామ గ్రామాన ఈ బిల్లుకు సవరణలు కోరుతూ, సమర్థిస్తూ సభలుజరిపి, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలి, వందలు, వేలకొలదిగా సంతకాలతో మహజర్లను పంపాలి. స్థానిక ఆఫీసర్ల వద్దకు, ముఖ్యంగా జిల్లా కలెక్టరు వద్దకు రాయబారాలు తీసుకుపోవాలి. తమ జలాధారాలపరిస్థితినిగూర్చి తెలుపుతూ, మరమ్మతులను కోరుతూ, పిటీషన్లను పంపాలి. ఆ పిటీషన్లపై ఆయకట్టులో 4 వ వంతు రైతులుగాని, ఆయకట్టుపై చెల్లు శిస్తులో 4 వ వంతు శిస్తు చెల్లించు రైతులుగాని, సంతకాలు చేయాలి. ప్రతి పిటీషను, మహజరు, తీర్మానము, లనురిజిష్టరు చేసి, "సెక్రటరీ టు ది గవర్నమెంటు ఆఫ్ మద్రాసు; రివిన్యూ డిపార్టుమెంటు; ఫోర్టు, మద్రాసు"కు ఒక కాపీని, మరొక కాపీని జిల్లా కలెక్టరుకు పంపాలి. మరొక కాపీని మామూలు పోస్టులో జిల్లా రైతు సంఘానికి పంపాలి. ఈ మహజర్లన్నీ మే నెలలోనే పంపాలి. రైతులు తమ ఐక్య ఆందోళనా బలం వల్లనే చిరకాలం నుండి కోరుతూన్న కోర్కెను సాధించుకొనుటకు పూనుకోవాలి.

——— కామ్రేడ్ ———



నండూరి ప్రసాదరావు
ప్రధాన కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

ప్రజాశక్తి

బుధవారం 5-5-1943

ముస్లింలీగ్ సమావేశం :
జాతుల సమస్య

ఏప్రిల్ 23 మొదలు 26 వ తేదీవరకు ఢిల్లీలో అఖిలభారత ముస్లింలీగ్ యొక్క 30 వ వార్షిక సమావేశం జరిగింది. లీగ్ అధ్యక్షులైన మహమ్మదాలీ జిన్నాను మూడుమైళ్ళ ఊరేగింపుతో సన్మానించారు. ఊరేగింపులో అలంకరించబడిన ఏనుగులు, తరవాత ఒంటెలు, నడిచాయి. వాటితరవాత సైకిళ్ళమీద ముస్లిం వాలంటీర్ల దళం, వారి తరవాత అశ్వదళం; పిమ్మట, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ముస్లింలీగ్ వాలంటీర్లు. అందరూ మిలిటరీ పద్ధతిని మార్చింగ్ చేశారు. జిన్నా ముస్లింలీగ్ పతాకాన్ని ప్రతిష్ఠించుతూ గావించిన ఉపన్యాసానికి 50,000 మంది మహమ్మదీయులు హాజరయారు. 24 వ తేదీని మహాసభ ప్రారంభమయింది. వివిధప్రాంతాలనుండి వచ్చిన 1200 మంది డెలిగేట్లతోను, అనేకవేలమంది ప్రేక్షకులతోను, పెండాల్ నిండిపోయింది.

జిన్నా తన అధ్యక్షోపన్యాసంలో భూస్వాముల్నీ, పెట్టుబడిదారుల్నీ, సంబోధిస్తూ యిలా చెప్పారు: "మీరు పాపపంకిలమైన ఈ దుర్మార్గవిధానంద్వారా పైకొస్తారు. రోజులో ఒక్కపూట అయినా తిండి లభించని లక్షలాది ప్రజల్ని నేను తక్కారచూడాను. నాగరికత అంటే యిదేనా? పాకిస్తాన్‌లో మనకు లభించేదికూడా అదే అయితే, అట్టి పాకిస్తాన్ నాకవసరంలేదు." బ్రిటిష ప్రభుత్వాన్ని కిందివిధంగా హెచ్చరించారు: "ఈ వేదికమందినేను వారికి చెప్పేదేమంటే, మీరు మహమ్మదీయుల మొదల కన్పరుచుతూన్న పాడుపైఖరి మాలో క్రోధాగ్నికి కారణమయింది. ఇది మీకు చాలా ప్రమాదకరం. కాబట్టి, మీరు మీ పైఖరి మార్చుకోండి. మహమ్మదీయులకు స్వయం నిర్ణయ హక్కును గ్యారంటీచేయండి."

జిన్నా ఇంకా యిలా చెప్పారు: "బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెసును ఎదుర్కోవడంలో మనల్ని రక్షిస్తూన్నట్లు చెబుతోంది. అది వట్టి బూటకం. మనయెడల వారికంత ప్రేమలేదు. ప్రభుత్వ విధానంవల్ల తామే బాగుపడుతున్నారు మరొకరు కాదు. నేటి దేశపరిస్థితుల్ని వారు పూర్తిగా తమ స్వార్థంకొరకు వినియోగించుకుంటున్నారు. హిందూ మహమ్మదీయులమధ్య ఒడంబడిక కుదిరితే, తమఅధికారానికి నీళ్లువదలుకోవలసివస్తుందని వారికి తెలుసు."

కాంగ్రెసు-లీగ్ ఐక్యతనుగూర్చి జిన్నా యిలా అన్నారు: "గాంధీజీ నిజంగా ముస్లింలీగ్‌తో ఒడంబడిక చేసుకోవడాని కంగీకరిస్తే, అందరికంటె మొట్టమొదట సంతోషించేవాణ్ణి నేను. ఆరోజు హిందూమహమ్మదీయుల కొక సుదినం."

యుద్ధానికి లక్షలాదిప్రజల్ని హత్యగావించిన ప్రభుత్వాలే యీరోజున స్నేహంగా మెలగుతూంటే, అట్టి దుర్ఘటనలు జరగని మనదేశంలో ఐక్యత ఎందుకు సాధ్యంకాదని ప్రశ్నించారు.

లీగ్ సమావేశంలో ప్యాసయిన రాజకీయ తీర్మానం బ్రిటిష్ ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించింది. మహమ్మదీయులు అధికసంఖ్యాకులుగా ఉన్నప్రాంతాలలో వారికి స్వయంనిర్ణయహక్కును గ్యారంటీచేయనందుకు ప్రభుత్వచర్యను గర్హించింది. ఇకమీదట ఇండియాలో ప్రవేశపెట్టబోవు ఎట్టి ఫెడరల్ రాజ్యాంగాన్నయినా ఎదుర్కొంటీరుతామని హెచ్చరించింది. మహమ్మదీయులు తమ ఆదర్శమైన పాకిస్తాన్‌ను సాధించేనిమిత్తం బలాన్ని చేకూర్చుకోవలసిందని విజ్ఞప్తిచేసింది. దక్షిణ ఆఫ్రికా భారతీయుల హక్కుల్ని విరోధించే చట్టాన్ని ఖండిస్తూ, దానికి ప్రతీకారంగా ఇండియా ప్రభుత్వం ప్రత్యక్ష చర్యను పూనుకోవాలని మరొక తీర్మానంలో సూచించింది. ఆహారసమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అవలంబించిన విధానం దొంగమార్కెట్లకూ-అధికలాభాలదోపిడీకి దారితీసి, పేదప్రజలు విపరీతమైన బాధలకు గురి అవుతున్నారనీ, కాబట్టి ప్రజాప్రతినిధులసహకారంతో ఆహారపదార్థాల సరఫరాను, పంపకాన్ని కంట్రోలుచేయవలసిందనీ, కోరుతూ మరోతీర్మానం గావించింది.

మహమ్మదీయులు అధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాలలో తామొక ప్రత్యేకజాతిగా అభివృద్ధిపొందాలనీ, ఆంధ్ర-కన్నడ-మరాఠీ-బెంగాలీ ప్రజలమాదిరిగా ప్రత్యేకరాజ్యాంగ పరిపాలనా హక్కునుకలిగియుండాలనీ, మహమ్మదీయులు అల్పసంఖ్యాకులుగా ఉండే యితరభూభాగాలలో వారి విజ్ఞానానికీ, విశ్వాసా, భాషకూ, తగిన రక్షణలుండాలనీ, ఎంత గాఢంగా వాంఛిస్తున్నారో ఈ సమావేశం తెలియజేసింది. తమ జన్మభూమిలో స్వేచ్ఛగా జీవించడమే ముస్లిం ప్రజల నిజమైనవాంఛ. జాతీయ స్వయంనిర్ణయసూత్రాన్ని ఇతరులు అంగీకరించడంద్వారా యీ వాంఛ ఈడేరుతుంది. పాకిస్తాన్ నినాదానికి మూలం కేవలం మతమేకాదు. పాకిస్తాన్‌లో ఆకలిబాధ ఉండదనీ, సంపూర్ణమైన ఆర్థిక రాజకీయ స్వాతంత్రం ఉంటుందనీ, జిన్నాపలికినప్పుడు కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. పాకిస్తాన్‌వల్లనే తమకు ప్రజాస్వామ్యహక్కులు లభించుతాయని మహమ్మదీయులవిశ్వాసం. ముస్లింజాతుల స్వయంనిర్ణయహక్కును కాంగ్రెసు, మొదలైన పార్టీలు గుర్తించి, వారివిశ్వాసాన్ని చూరగొనడమే నేటిపరిస్థితులలో యీ సమస్యకు పరిష్కారమార్గం.

మరోవిషయం ఏమంటే, జిన్నా తన అధ్యక్షోపన్యాసంలో గాంధీజీని, కాంగ్రెసును, ఎంత దుమ్మెత్తిపోసినా, ఐక్యత కావాలని ఎంత ఆదుర్దాగా ఉన్నాడో అర్థంచేసుకోవాలి. అనైక్యతవల్ల బ్రిటిష్‌ప్రభుత్వం ఎలా అవకాశం తీసుకుంటూందో తెలియజేస్తూ, ఐనప్పటికీ బ్రిటిష్‌ప్రభుత్వపు కుంటియెత్తులనుమించిన ఉపాయాలు కనిపెట్టవచ్చునని హెచ్చరించాడు.

కాని, జిన్నా "విడిపోయి అయినా అధికారాన్ని లాక్కోవచ్చు" ననడం బ్రిటిష్‌సామ్రాజ్యవాదుల పన్నాగంలో పడిపోవడం అవుతుంది. ఎందువల్లనంటే, విడదీసి పరిపాలించడమే నేడు సామ్రాజ్యవాదుల నీతి. విడిపోవడం ద్వారా అధికారాన్నిలాక్కో ప్రయత్నించడం ఎండమావులవెంట పరుగెత్తడంవంటిదే. తరవాత, గాంధీజీయే తనకెందుకు జాబు రాయకూడదని జిన్నా ప్రశ్నించాడు. అట్టిజాబును వైస్రాయిఆపడానికి దమ్ములుండవన్నాడు కాని, గాంధీజీయిటీవల వైస్రాయికి రాసినఉత్తరాలలో తానుఐక్యతను కోరుతూన్నట్లు స్పష్టంగా తెలియజేశాడు. ఈవిషయంలో అనుమానానికి తావులేదు. కనుకవెంటనే గాంధీజీనివిడుదల చేయాలని జిన్నా ఆందోళన ప్రారంభించవలసింది. గాంధీజీ విడుదలకై కృషిచేయకుంటా, కాంగ్రెసు సంస్థను దుమ్మెత్తిపోయడం అంటే, జపాన్ ఫాసిస్టుల్ని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల్ని, బలపరచటం అన్నమాట. ప్రజలకు సక్రమంగా ఆహారపదార్థాలు అందకుండా చేయడ మన్నమాట జాతీయప్రభుత్వం ఏర్పడకుండా ఆటంకపరచడ మన్నమాట. లక్షలాది ముస్లిం ప్రజా సామాన్యానికి స్వయం నిర్ణయ హక్కు లభించకుండా చేయడమన్నమాట.

ఇటు కాంగ్రెసు దేశభక్తులు, హిందూమహాసభవారు, గమనించవలసిన విషయం ఏమంటే, భారతదేశం వివిధజాతుల సమ్మేళనం. ప్రత్యేక చారిత్రక లక్షణాలనుబట్టిజాతులు వివిధ రూపాలతో అభివృద్ధిచెందాయి. కొన్ని వేగంగాను, కొన్ని నెమ్మదిగాను, అభివృద్ధిచెందాయి. కొన్ని జాతుల ప్రజలు స్వతంత్రంగా జాతీయ చైతన్యం పొందుతూ ప్రత్యేకమైన రాజకీయ, ఆర్థికహక్కులకై ఆందోళన చేస్తున్నారు. అట్టి ప్రజల స్వయం నిర్ణయహక్కును మనంగుర్తించడం వల్లనే దేశంలో అభేద్యమైనఐక్యత ఏర్పడుతుంది. లక్షలాదిమహమ్మదీయప్రజా సామాన్యం బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్నిగాని, ఫాసిస్టు పెనుభూతాన్నిగాని, కోరడంలేదు: ఎదుర్కోవాలని కోరుతున్నారు. దేశంలోని ఇతరప్రజలుకూడా ఇదేకోరుతున్నారు అట్టిపోరాటం జయప్రదం కావడానికి సంయుక్త కార్యాచరణ అవసరం ఇందుకు ముస్లింజాతులస్వయంనిర్ణయహక్కును గుర్తించడం ఒక్కటే సరియైన మార్గం.

కాంగ్రెసు దేశభక్తులకు, లీగ్ దేశభక్తులకు, మాహెచ్చరిక ఏమంటే: ఉభయసంస్థల నాయకులు ఐక్యతను వాంఛిస్తున్నారుగానిసామ్రాజ్యవాదుల చేతుల్లోముందడుగువేసే అవకాశాన్నినిడిచిపెడుతున్నారు. అధికారాన్ని ముస్లింలీగ్ స్వీకరిస్తే తనకెట్టి అభ్యంతరంలేదని గాంధీజీ అంటాడు, మొదట జాబు రాయవలసింది గాంధీజీయేనని జిన్నా వాదిస్తున్నాడు. ఇట్టి వాగ్వాదంవల్ల సామ్రాజ్యవాదుల చేతులలోనే అధికారం ఉండిపోతూంది. ఉభయసంస్థలకు చెందిన దేశభక్తులు పరిస్థితుల ప్రమాదాన్ని గుర్తించి, మహమ్మదీయ జాతుల స్వయంనిర్ణయ హక్కును అంగీకరించిగాంధీజీ విడుదలకై ఆందోళన గావించవలసియుంది.

పార్టీవార్తలు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ప్రథమ కమ్యూనిస్టు మహాసభ ఏప్రిల్ 21, 22 తారీఖుల్లో కామ్రేడ్ మానికొండ సుబ్బారావు అధ్యక్షతను వెల్దిపాడులో జరిగింది. 145 మంది సభ్యులు, అభిమానులూ : గావేశానికి హాజరయ్యారు కామ్రేడ్ కడియాల గోపాలరావు సభను ప్రారంభిస్తూ "బోల్షివిక్ దీక్షతో పనిచేసి మనపార్టీని ప్రజాపార్టీగా చెయ్యాలనీ, ప్రజల దైనందిన కోర్కెలు సాధించుటద్వారా భారత ప్రజల నందరినీ సమీకరించాలనీ" ఉపన్యసించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ 1938 నుండి నేటి వరకూ పార్టీ నిర్మాణం ఏవిధంగా బలపడిందో వివరిస్తూ, జిల్లాకమిటీ నివేదికను చదివారు. నూతన సంవత్సరానికి కామ్రేడ్ తుమ్మల వెంకట సుబ్బయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

బెజవాడ తాలూకాలో కమ్యూనిస్టుల ప్రచారం

జాతీయవారం సందర్భంలో బెజవాడ తాలూకా కమ్యూనిస్టు కమిటీ తరఫున 69 మంది 21 దళాలుగా 61 గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇళ్ళ సమావేశాల ద్వారాను, బహిరంగ సభల ద్వారానూ, 8321 మందికి ప్రస్తుత రాజకీయపరిస్థితుల్లో ప్రజలకర్తవ్యాన్ని గురించి తెలియజేశారు. ప్రచార సందర్భంలో రు 185-1-4 విరాళాలను వసూలుచేశారు. ఈ వారంలో రైతు సంఘంలో 286 మందినీ, మహిళాసంఘంలో 92 మందినీ, బాలసంఘంలో 195 మందినీ, ప్రజారక్షణదళంలో 516 మందినీ చేర్పించారు ఒక ఆహారకమిటీని, ఒక చౌకడిపోను ఏర్పాటుచేశారు. ప్రజాశక్తికి, పీపుల్సువార్‌కూ 13 రకే చందాలు కట్టించారు.

"మా పార్టీని మేమే పోషించుకుంటాము"

నర్సపూర్ స్త్రీ స్కాడ్‌వర్కర్ల సమావేశం కామ్రేడ్ జి. వి. శాస్త్రి అధ్యక్షతను ఏప్రిల్ 24 వ తారీఖున జరిగింది స్త్రీ సంఘాలఆవశ్యకతను గురించి సభలో ఉపన్యసించారు. వెంటనే 46 గురు స్త్రీలు మహిళా సంఘంలో సభ్యులుగా చేశారు. తర్వాత కామ్రేడ్ శాస్త్రి ఎర్రి జండా యొక్క ప్రాముఖ్యతను గురించి చెప్పి పాట పెట్టారు "మాకోసం కృషిచేసే పార్టీని మేము పోషించుకుంటాము" టూ అందాను 15 మంది స్త్రీలు కలిసి 26 రూపాయలకు పాటపాడారు.

★

సవరణలు

1. 28-4-43 'ప్రజాశక్తి' సంచికలో పొగాకు బిల్లును గురించిన సంపాదకీయం తప్పు సమాచారం మీద ఆధారపడి వ్రాయబడింది. వచ్చేసంచికలో దాన్ని గురించి సమగ్రంగా, ఆధారసహితమైన వివరాలతో, తిరిగి రాస్తాం.

2. 28-4-43 'ప్రజాశక్తి' సంచికలో, 6 వ పేజీ-కాలం 4 లో వెలుగోరు నెల్లూరు జిల్లాలోని గ్రామం అని రాశాం. అది పొరపాటు, 'కర్నూలు జిల్లా' అని సవరించు కోవాలి.

— సంపాదకవర్గం

★

విలేఖరులకు విజ్ఞప్తి

కామ్రేడ్స్,

"ప్రజాశక్తి" కార్యాలయానికి వచ్చే అన్నివార్తలను పత్రికలో ప్రచురించడం సాధ్యంకాదు. ప్రజాఉద్యమాలు ఎలా అభివృద్ధి అవుతున్నాయో, వివిధప్రాంతాలలో ప్రజా ఐక్యతవల్ల ఏయే విజయాలు లభిస్తున్నాయో, అట్టి వార్తలకు ప్రాధాన్యత యిస్తాం ప్రజల కోర్కెలకు సంబంధించిన తీర్మానాలు, ప్రకటనలు, వార్తలు-వీటిని స్థలాన్నిబట్టి, వాటి ప్రాధాన్యతనుబట్టి, ప్రచురిస్తాం.

కొన్నివార్తలు ఆలస్యంగా చేరడంవల్లగాని, చేరిన తరువాత స్థలాభావంవల్ల ప్రచురించడానికి వీలులేకగాని, పాతపడిపోతాయి. అట్టివి ప్రచురించడం బాగుండదు.

కొన్నివార్తలు ఆలస్యంగా ప్రచురించబడినప్పటికీ ఆక్షేపణ ఉండదు, వాటిని కొంతకాలంవరకూ నిలిపియుంచి, తప్పనిసరిగా ఆవారంలో ప్రచురించవలసిన వార్తలనే ప్రచురిస్తాం

ప్రధాన పరిశ్రమలు కాని వాటి వార్తలు, ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన బహిరంగ సభల రిపోర్టులు, స్థలాన్నిబట్టి మాత్రమే ప్రచురించగల్గుతాం.

ప్రజాసంస్థల ఎన్నికలరిపోర్టులు ఆయాసంస్థల అభివృద్ధి స్థాయినిబట్టి ప్రచురిస్తాం. ఎన్నికల రిపోర్టులన్నీ ప్రచురించటం సాధ్యం కాదు

స్థానిక వార్తల ప్రచురణపై స్థానిక ప్రజా ఉద్యమాలు ఆధారపడి యుంటాయనే భావాన్ని విలేఖరులు విడవాలి.

దేశంలో ప్రజాఉద్యమాలు అభివృద్ధి చెందుతున్న యీరోజులలో పత్రికకు 8 పేజీలు చాలవు. కాని, కాగితానికి విపరీతమైన కరువు. పేజీలసంఖ్యను ఎక్కువచేయడం సాధ్యం కాదు. ఉన్న పేజీలను అర్థవంతంగాను, ఉపయోగకరంగాను, ఎడిట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. విలేఖరులు పైవిషయాలను మనస్సులో ఉంచుకోవాలి.

— సంపాదకవర్గం

★ రైతులోకం

ఒకవైపు అధికారుల అక్రమాలు మరొకవైపు కరువుబాధలు

—///—

క్రొత్తంకాలూకాలో, ఎక్కువ ప్రాంతాల్లో కూలీలకు రెండు మూడురోజుల కొకసారి మాత్రమే పని లభించడం జరుగుతూంది ఈ కూలిడబ్బులతోను, తమ నిత్యజీవనంకోసం పండించుకొనే కొద్ది ధాన్యాదులతోను, పీరు తమ జీవితం గడుపుకోవలసివస్తూంది ఇది. ఈ అధిక ధరల రోజుల్లో ఎంత దుస్సాధ్యమో వేరే చెప్పనక్కరలేదు. దీనికి తోడు రైతులకు ప్రాణాధారాలైన పశువులమేత అక్కడొక పెద్ద సమస్య అయింది. వర్షాభావం అడవుల్లో పుట్టి పెరిగే పచ్చిక పోగులుగా ఎండిపోతున్నారుగాని, పశువులు తింటామంటే, పుల్లరి కట్టమంటున్నారు దీనికోసం రైతులు ధాన్యం అమ్ముకోవలసివస్తూంది

ఇది ఇలా వుండగా కడప, కర్నూలు సరిహద్దు ప్రాంతంలో రైతులు మామూలుకన్నా ఎక్కువ పుల్లరి కట్టుకోవలసివస్తూంది సరిహద్దుప్రదేశం అవటంచేత, ఇటువైపు పశువులు అటువెళ్ళటం తటస్థిస్తుంది అలా జరగ్గానే అటువైపునకు కూడా పుల్లరి కావాలంటున్నారు అధికారులు. రెండుపుల్లరులు ఎలా కట్టుకోగలమయ్యా అంటే, మామూలుకన్నా రెండణాలు అదనంగా ఇచ్చి కాయింటు పుల్లరి కట్టమంటున్నారు. అసలే తిండికి లేక అలమటిస్తున్న రైతులను బాధించడం చాల అన్యాయం. అక్కడి రైతులు, కూలీలు తమ సంఘాలను పూర్తిగా బలపరచుకొని, సంఘాలద్వారా ఈ ఇక్కట్లను తొలగించుకోవాలి.

చిక్కాలి తహసీల్దారు జబర్దస్తీ

నోవరా పరిసర ప్రాంతాల్లో పంటల్లేక, కొంటానికి ఆహారపదార్థాలు దొరక్క, ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. దీనికితోడు, అకాలవర్షాలవల్ల ఉప్పు పండకుండా పోయేలాగుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఆహారపదార్థాలు సప్లయిచేసేమార్గం ఆలోచించడానికి బదులు, చిక్కాలి తహసీల్దారు, యుద్ధనిధికోసం ఉప్పుపండే భూమికి యకరం 1 కి పదిరూపాయల చొప్పున, దుర్భరక్షామపీడితులైన రైతులనుండి వసూలు చేస్తున్నాడు. ఇది అన్యాయమని చెప్పినా వినక, నిరంకుశంగా ప్రవర్తిస్తున్నాడు దీనివల్ల ప్రజల్లో ఎలాంటి అసంతృప్తి బయలుదేరగలదో వేరే చెప్పనక్కరలేదు. ప్రజల ఐకమత్య బలమే ఈ నిరంకుశ ప్రవర్తనకు తగిన మందు. ప్రభుత్వంకూడా ఇలాంటి ప్రవర్తనవల్ల ఏర్పడగల పరిస్థితులను గుర్తించి, దీనిని అరికట్టాలి

తిరుపతిలో రైతుల అగచాట్లు

తిరుపతి దేవస్థానం ఎస్టేటులో తీరువాలు, కిస్తులు అనేక రకాలు. తాను ఎంత చెల్లించాలో, తాను పండించే పంటకు ఎంత కట్టాలో, మొత్తం తీరువా ఎంత కట్టాలో అక్కడి రైతుకు తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో కరణాల మోసాల కిక అంతేలేదు.

ఇప్పటి ధాన్యపు ధరల ప్రకారం, యకరం 1 కి మొదటి పంటకు మాత్రం 70-0-0 మొదలుకొని 100-0-0 వరకు కట్టవలసి వస్తుంది. ఇక రెండవ పంటకు, నీటివసతి లేకపోయినా నూటికి రు 80 చొప్పున కట్టాలి. యకరం 1 కి ఇంతడబ్బు వసూలుచేసినా, అక్కడి అధికారులు చెరువులుగాని, కనీసం కాలువలుగాని బాగుచేయించిన పాపానపోలేదు. ఈ రెండు సంవత్సరాల నుంచి సరిగా వర్షాలులేక, చెరువులు, కనీసంకాలువలలో నీళ్లులేక, పంటలు పండడంలేదు. ఈ పరిస్థితుల్లో కిస్తులు చెల్లించలేక వేలకొలది ఎకరాల్ని రైతులు బీడుగా వదిలేస్తున్నారు.

చిత్తూరు జిల్లా రైతు సంఘం మార్చి 25 నుంచి 28 వరకూ కొన్ని సెంటర్లలో విచారణ జరిపి, ఇప్పుడున్న తీరువలు, జలాధారాలు, అధికాహారోత్పత్తికి గల అవకాశాలను, గురించి ఒక రిపోర్టును తయారు చేసింది.

ఈరిపోర్టును, అంతకుపూర్వం కిస్తుపద్ధతులగురించి శ్రీ అనం కన్నయ్యగారుఇచ్చిన సూచనలను, చర్చించడానికి ఏప్రిల్ 20 వ తేదీని పుత్తూరులో ఎస్టేటు రైతు ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పర్మనెంటు తీరువాలు నిర్ణయించాలని తీర్మానించారు. దీని విషయమై మద్రాసు ప్రభుత్వం దగ్గరకు రాయబారం పోడానికి ఒక కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలోనే పుత్తూరు తాలూకా రైతు సంఘ కార్యనిర్వాహకవర్గాన్నికూడా ఎన్నుకున్నారు.

కాసుగొడ్డుకు రూకబందె

గుంటూరు తాలూకా తాడికొండ గ్రామంలో వ్యవసాయ కూలీలు సుమారు యకరం 300 ల బంజరు సాగు చేశారు. పండినది 200 బస్తాల మొక్కజొన్నలే అయినా, యకరం 13 రు 5 ల ఒంటిశిరం శిస్తు బనాయించారు స్థానికోద్యోగులు. కూలీల యింటి వస్తువులను జప్తుచేయ మొదలుపెట్టారు. వ్యవసాయ కూలీ సంఘం తరఫున ఏప్రిల్ 1 వ తేదీని కలెక్టరు వద్దకుపోతే, రికార్డు తెప్పించి విచారిస్తానన్నాడు. ఏప్రిల్ 21 వ తేదీన మళ్ళావెళ్ళి జప్తులు చేస్తున్నారని చెబితే, స్టేఆర్డరుయిస్తానన్నాడుకలెక్టరు. కాని యింకా అది స్థానికధికారులకు చేరలేదు. జప్తుచేయు సమయాన రివిన్యూ ఇన్‌స్పెక్టరును కలుసుకొని, కలెక్టరు స్టే ఆర్డరు పంపుతానన్నాడు కనుక జప్తులు చేయకుండా యింకా రెండు రోజులు ఆగమని కోరారు కామ్రేడ్సు, కాని రివిన్యూ ఇన్‌స్పెక్టరు కామ్రేడ్సు చిర్రా రామకోటిరెడ్డి, త్రిపురనేని వెంకటేశ్వరరావులు కిస్తులు కట్టవద్దని కూలీలలో ప్రచారం చేశారని రిపోర్టు చేశాడు. పోలీసులు ఆ యిరువురి కామ్రేడ్సును 24-4-43 న అరెస్టుచేసి గుంటూరు సబ్‌జైలుకు తీసుకొనిపోయారు. మాటలలో అధికాహారోత్పత్తి ప్రచారం. చేతలలో అందుకు తోడ్పడినవారిని అరెస్టు చేయడం- ఇదీ ప్రభుత్వ విధానం.

★

తూర్పు గోదావరిలో రైతుసంఘ కృషి

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా రైతు సంఘ ప్రతినిధి వర్గం తహసీల్దారువద్దకు వెళ్ళి, రెండవ పంటకు నీటి అవసరమున్న గ్రామాలకు వెంటనే నీటి సప్లయి చేయించాలనీ, పాతబడిపోయిన చేలకు రెమిషన్ యివ్వవలసిందనీ, మద్రాసు ప్రభుత్వం శిస్తు రెమిషన్ రద్దుపరుస్తూ చేసిన ప్రకటనను ఉపసంహరించుకొనేటట్లు చేయాలనీ, పొగాకు పన్ను [illegible] నదనీ, మెమోరాండం యిచ్చి [illegible] చర్చించారు. నీటి సప్లయి అవసరం వున్న గ్రామాల పేర్లు తహసీల్దారు వారిదగ్గర్నుంచి తీసుకొని, [illegible] ఉండానాటికి నీరు సప్లయి చేయిస్తాననీ, 10 రుంచాలకన్నా తక్కువ పండే చేలకన్నిటికి రెమిషన్ఇస్తామనీ, చెప్పారు. ఇతర విషయాలను గురించి ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు.

దర్శి డివిజన్ ఎన్నికలు

నెల్లూరుజిల్లాలోని దర్శి డివిజన్ రైతుసంఘ [illegible] 25-4-43 వ తేదీ సాయంత్రం జరిగింది. [illegible] యకీమందగారిని అధ్యక్షులుగను, కామ్రేడ్ [illegible] దాత్యల్ని కార్యదర్శిగను, మరి 11 మందిని [illegible] నిర్వాహకవర్గ సభ్యులుగను, ఎన్నుకున్నారు. [illegible] డివిజన్‌లోని చెరువులను ప్రభుత్వమే మరామత్తు చేయించి, జమీందారులనుండి ఖర్చులరాబట్టుకోవాలని, ఈ సంవత్సరం పంటలు పండలేదు గనుక వెంటనే కరువునివారణపనులు ప్రారంభించాలనీ తీర్మానించారు.

తణుకుతాలూకా రైతుసంఘ ఎన్నికలు

ఏప్రిల్ 27 వ తేదీని తణుకుతాలూకా రైతుసంఘ సభ్యుల సమావేశం జరిగింది. కొత్త కార్యనిర్వాహకవర్గానికి అధ్యక్షులుగా కలిదిండి సూర్యనారాయణరాజు గారిని, కార్యదర్శిగ యం. ఆనందరావుగారిని ఎన్నుకున్నారు: కార్యనిర్వాహక సభ్యులు అయిదుగురు.

కయ్యూరు యోధులకు జోహారు అర్పిస్తూ ఒక తీర్మానం, ఆజాద్ పటి, సంగమేశ్వరరెడ్డి, సత్యమూర్తుల మరణములకు సంతాపం తెలుపుతూ మరొక తీర్మానం, చేశారు. జాతీయ నాయకుల విడుదల, ఆహారపదార్థాల కరువు, అధికపంటలకు గల అవకాశాలు, మొదలయిన విషయాలను గురించి తీర్మానాలు చేశారు.

★

దేశోద్ధారక పశు ప్రదర్శనము

తెనాలిలోజల్లిన దేశోద్ధారకపశుప్రదర్శనం శ్రీరామనవమిఉత్సవనాళ్లలోజరిగింది. అయిదుఎకరాలభూమిలో అరువేల రూపాయలవరకు ఖర్చుపెట్టి చాల గొప్ప పెండాలు వేశారు. ప్రదర్శనాన్ని డాక్టరు కె. వెంకట్రాయుడుగారు తెరిచారు ప్రదర్శనపోటీలు 14వతేదీ మండి 18 తేదీ వరకు జరిగాయి. గుంటూరు, కృష్ణా జిల్లాలనుండి 40 గ్రామాలనుండి 142 పశువులవరకు ప్రదర్శనానికివచ్చి పోటీలలోపాల్గొన్నాయి 30 వేలకు పైగా ప్రజలుప్రదర్శనంలో పాల్గొన్నారు ఒక్క పశువులేకాక, ఎన్నో రకాల వ్యవసాయ పనిముట్లు, రైతు యువకులచేత తయారు కాబడినవి, వచ్చినవి. ఈ పనిముట్లు రైతులను బాగా ఆకర్షించినవి. కాని వీటికి యివ్వాల్సినంత ప్రాముఖ్యం ప్రదర్శనంలో యివ్వలేదు. ఒక రైతు తాను పండించిన కూరగాయలను ప్రదర్శనంలో వుంచాడు. అందులో ఇంగ్లీషుకూరలు హైత వున్నవి. ఆకూరగాయల విత్తనాలుకూడా అమ్మకానికి ఉంచాడు ఇదిరైతులను ఎంతో ఆకర్షించినది. ఒక్క కూరగాయల విత్తనాలేకాక పశువుల మేత విత్తనాలుగూడా ఉంచితే ఇంకాఎంతో ఉత్సాహంగా వుండేది.

ఈ ప్రదర్శనంవల్ల ఎక్కువ వినోదం కలిగిందేగాని, విజ్ఞానం అంత ఎక్కువలేదు. ప్రతిదినం రెండు గంటలకాలం పశుగ్రాసంపైన, పశు వైద్యంపైన, పశు పెంపకంలో గల అనుభవాలపైన, ఆయా విషయాల్లో మంచి అనుభవంగల వారిచేత ఉపన్యాసాలిప్పిస్తే చాలబాగుండేది. పశుపోషణ విషయమై చక్కని కార్యక్రమాన్నిచ్చి, రైతులు దానిని అమలులో పెట్టేలా హెచ్చరిస్తే బాగుండేది. ఇకమీదట జరిగే ప్రదర్శనాల్లో ఇలాచేయాలి.

ఆహారపదార్థాలకై ఆందోళన

●

చౌక ఆహారపదార్థాల డిపోలు పెట్టిందాలనీ ఇతర జీవితావసర వస్తువులకు ధరల కంట్రోలు పెట్టాలనీ బందరు పట్టణంలో 2800 సంతకాలతో కలెక్టరు కొక మహజరు పంపారు. 200 కూలిప్రజలతోకూడిన ఒక డిప్యుటేషన్‌కూడా కలెక్టరుదగ్గరకు వెళ్ళింది. కొంత వాదోపవాదం జరిగినమీదట, పట్టణంలో నాలుగు చౌకడిపోలు పెట్టించుతాననీ, ప్రజలందకీ కంట్రోలు ధరలకు అమ్మించడానికి ప్రయత్నిస్తాననీ, ఇతర జీవితావసర వరుకులుకూడా కంట్రోలు ధరలకు అమ్మించుతాననీ, కలెక్టరు వాగ్దానంచేశారు. పట్టణంలో ఇప్పుడు ఆహారకమిటీ పెట్టడానికి కృషి జరుగుతూంది.

"ఏబాధకైనా ఓర్వగలం కాని, ఆకలి బాధకు ఓర్వలేము!"

"ఇంతవరకు వస్తువులు, కండలన్నీ కరిగించుకున్నాము. ఇక అవి లేవు. ఏబాధకైనా ఓర్వగలంకాని, ఒకపూట వస్తుండే బాధకిక ఓర్వలేము బాబో," అని గుండెలు కరిగించే కూలిజనుల ఆక్రందనలతో రాయలసీమలోని బుక్కపట్టణం ప్రాంతాలు ఇప్పుడు మారుమోగుతున్నాయి, ఈప్రాంతాల్లో తినుటకు తిండి బొత్తిగా లేదు మధ్యతరగతి రైతులు కూడ ఆకలి బాధకు ఆగలేక, మండుటెండలలో రాళ్లు పగలగొట్టే కూలీలయారంటే, అక్కడి కరువు ఎంత తీవ్రంగా ఉందో స్పష్టమవుతుంది.

బుక్కపట్టణానికి రెండుమైళ్ళదూరంలో కరువునివారణ పనులు ప్రారంభించారు కూలీలను యుద్ధానికి ఈడ్చుకుపోతారన్న వదంతులు తీవ్రంగా వున్నప్పటికీ, "అంతా ఆ దేవుడిదే భారమం"టూ అయిదువేలమంది ఈపనుల్లో పాల్గొంటున్నారు వీరిని మండుటెండ మంది కాపాడడానికి, ఆకులు రాలిపోయిన చెట్లు తప్ప వేరే రక్షణ ఏదీ లేదు వైద్యసహాయం అసలేలేదు. పనికి రావడం ఏమాత్రం ఆలస్యమైనా, అనాడు వస్తే, చిల్లర లేకపోవడం సాకుగా చెప్పి, ఉద్యోగులు నాలు గైదురోజుల కూలీ పెరగబెడుతున్నారు "పూట గడవడం ఎలాగరా, బాబూ" అని అల్లాడిపోతున్న అభాగ్యులకు, ఇది గోరుచుట్టుమీద రోకటిపోటు దీనికితోడు, హైదరాబాదునుంచి సజ్జలు తెప్పించి, అర్ధకూలికి సజ్జలు, మిగిలిన సగం డబ్బు ఇస్తున్నారు. దీనివల్ల న్యాయంగా రావలసిన కూలీకన్న ఒక కానీ తక్కువ గిడుతూంది. ఇది చాల ఘోరం. ఈ బాధలను తొలగించడానికి, పనివారికి నీడ వైద్యసౌకర్యాలు, కలిగిందదానికి రోజుకూలీ హెచ్చించమని ప్రజలందరూ ఏకమై ఆందోళన చేయాలి. ఐక్యతతో ఆందోళనచేస్తే సాధ్యంకానిదేదీ ఉండదు.

కర్నూలు తాలూకాలో ప్రజల అవస్థలు

ఈ తాలూకాలో ఆహారసమస్య నానాటికి తీవ్రమౌతూంది. వెనుకాముందూ ఆలోచించని అధికారుల ప్రవర్తన ఈ స్థితిని మరింత ప్రమాదకరం చేస్తూంది.

కర్నూలులో లూటీలు జరిగిన తరువాత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చూద్దాం. ఆహారడిపోలు తెరిపించారు. ధాన్యం ఎక్కువగా పండిన నందికోట్కూరు తాలూకానుండి ధాన్యం తెప్పించి, ఈ డిపోలకు సప్లయి చేస్తున్నారు ఇది సంతోషించదగిన ఏర్పాటే. కాని, కరువు ప్రాంతమని ప్రభుత్వం ప్రకటించిన కర్నూలు తాలూకా గ్రామాల నుంచే వీరు ధాన్యం వసూలు చేయడం ఎంతో ఘోరం. తాండ్రపాడు, ఉలిందకొండ ఇలాంటి ప్రదేశాలే తాండ్రపాడులో అసలు పండించే ప్రజల అవసరాలకే చాలదు. అందులో సగం అమ్మకొన్నారు. మిగతా సగంలో, రైతులు, వద్దు వద్దంటున్నా లెక్కపెట్టక రివెన్యూ ఇన్‌స్పెక్టరు కొంత ధాన్యం తీసుకు వెళ్ళాడు. ఈ విషయం తహసీల్దారుతో మొరపెట్టుకుంటే, లూటీలు వస్తే చూసుకోవచ్చులే అన్నట్లు జవాబిచ్చాడు.

ఉలిందకొండలో కూడా ఇంచుమించు ఇదే కథ. గ్రామానికి సరిపడే ధాన్యం లేకపోవడం చూచి స్థానిక వర్తకులు ఎలాగో ధాన్యం తెచ్చి ప్రజలకు అమ్ముతూ వచ్చారు 58 బస్తాలు మిగిలాయి. ఇంతలో స్థానికాధికారులు దీనిని స్వాధీనం చేసుకొని, కర్నూలుకు పంప ప్రయత్నించారు " ఒక వెలనుంచి మాకు సరిగా తిండిలేదు-మీరే మా కమ్మండి" అని ప్రజలెంత ప్రాధేయపడినా, వినిపించుకోలేదు "చందాలు వేసుకొని స్టోర్సు ఏర్పాటుచేసుకుంటాము. ఈ లోగా ఈ ధాన్యాన్ని యిక్కడి రైతులకమ్మండి; లేకపోతే మీరే గ్రామంలో లూటీలు తెచ్చిపెట్టినవారవుతారు" అని స్థానికవర్తకులు హెచ్చరించినా వినలేదు. మొండి అధికారులు. పై అధికారులతో మొరపెట్టుకున్నా లాభం లేకపోయింది

స్థానికోద్యోగులు కర్నూలు ప్రజలను సంతృప్తి పరచడానికి అవలంబించే ఈ గుడ్డిపంథా యొక్క ప్రమాదకర స్వభావాన్ని గుర్తించి, ఇకనైనా దీనిని మానుకోవాలి.

"నాజీ మిలిటరీశక్తుల పునాది కదిలిపోయింది"

"మరి రెండు మూడు గట్టిదెబ్బ లవసరం"

— స్టాలిన్

[illegible] యుద్ధ సమీక్ష

[illegible] యుద్ధరంగమంతా క్రొత్త సంఘర్షణలకు [illegible]. ఈ మహాయుద్ధంలో ఒక క్రొత్త [illegible] అంతిమవిజయాన్ని తెల్పగలఅధ్యాయం [illegible]. ఇలాంటి పరిస్థితిల్లో మేడే ఉద[illegible]. దానితో కామ్రేడ్ స్టాలిన్ గంభీరోప[illegible] సోవియట్ప్రజ, రెడార్మీ, యొక్క శక్తిసా[illegible] ఎనలేని విశ్వాసం, నాజీ నరహంతకుల [illegible] నాశనం కాగలదనే దృఢనమ్మకాలతో నిండి వుంది. స్టాలిన్ ఉపన్యాసం, పంశయాత్ముల కధొక [illegible]. వెనుకబడుతున్నవారి కధొక హెచ్చరింపు.

రెడార్మీ యొక్క విజృంభణశక్తి మొన్నటి శీత [illegible] యుద్ధాల్లో స్పష్టమయింది: ఈ శక్తిని అరికట్ట డం జర్మనుల తరంకాదని కూడ ఋజువయిందని చెప్పి స్టాలిన్ యిలా అన్నారు: "డానెట్జ్ రంగంలో [illegible] కొద్దిసాటి విజృంభణకే నాజీలు పడమటి యూరపునుంచి 30 సైనిక దళాలను తీసుకురావలసి వచ్చింది. ఖార్కోవ్దగ్గర రెడార్మీని చుట్టుముట్టి, స్టాలిన్గ్రాడ్ యుద్ధంలో జర్మనులకు జరిగిన శాస్తికి [illegible] సాధిందాలని నాజీలు ఎత్తువేశారు. కాని అది సాగలేదు.

మొట్టమొదటిసారి

"ఆ తరువాయాన ఆఫ్రికాలో లిబియా, ట్రిపోలి టానియా, రంగాల్లో మిత్రరాజ్య సేనలు ఇటలీ, జర్మని సేనల్ని తరిమికొట్టాయి. ఆ ప్రాంతాల్లో శత్రుశేషం లేకుండా చేశాయి. ట్యునీషియాలోకూడా [illegible] సాగిస్తున్నాయి. మిత్రరాజ్య సేనలు, దీనితోపాటు బ్రిటిష్, అమెరికన్ విమానాలు జర్మని, ఇటలీ పరిశ్రమ కేంద్రాలమీద గట్టి దెబ్బలు తీస్తున్నాయి. యూరప్లో ఏర్పడనున్న రెండోరంగానికి ఇవి తొలిసూచనలు.

"ఈవిధంగా, ఇప్పటియుద్ధంలో, మొట్టమొదటి సారిగా, ఒకముఖ్యవిషయం స్పష్టమవుతోంది. అదే [illegible]. ఇటు తూర్పున రెడార్మీ తీస్తున్న దెబ్బ, [illegible] మిత్రరాజ్య సేనలు తీస్తున్న దెబ్బ— [illegible] ఒకే దెబ్బగా పరిణమించాయి.

"[illegible] ఫలితంగా హిట్లరు మిలిటరీ శక్తి యొక్క పునాదులు కదలిపోయాయి — యుద్ధపు పోక డలు మారిపోయాయి — నాజీ జర్మనీమీద విజయం సాధించడానికి తగిన పరిస్థితు లేర్పడ్డాయి.

"[illegible] విషమించి పోయిందని శత్రువు ఒప్పు కోక తప్పిందికాదు. ఈ స్థితిని జర్మను ప్రజలనుండి కప్పిపుచ్చడానికి తన దేశంలో సర్వ సమీకరణ సన్నాహాలు సాగించాడు, హిట్లరు.

"నాజీ జర్మనీ ప్రమాదస్థితిలో వుందనడానికి ఒక నిదర్శనం — నాజీలు తమ మెరుపు యుద్ధవిధానాన్ని మానుకొని, ఇప్పుడు దీర్ఘకాలయుద్ధం తప్పదం టున్నారు. ప్రతిపక్షులను చీల్చి చెండాడుతున్నామని నాజీలు ఇదివరకు ప్రగల్భాలు పలికేవారు. ఇప్పుడా [illegible] మరి వినబడదు. ప్రతిపక్షుల చేతుల్లోంచి తప్పుకొని పారిపోవడమే గొప్పగా చెప్పుకొంటు న్నారు. నాజీ [illegible].

"నాజీల విషమావస్థకు మరొక ముఖ్య నిదర్శ నం — నాజీ లిప్పుడు శాంతినిగురించి చాల తరుచుగ కలవరిస్తున్నారు. సోవియట్ యూనియన్తో సంబంధం వదలుకొనేషరతుమీద అమెరికా, బ్రిటను లతోగాని: అమెరికా బ్రిటనులతో స్నేహం మాను కొనే షరతుమీద సోవియట్ యూనియన్తోగాని, సంధి కుదుర్చుకోడానికి నాజీలు అభిలషిస్తున్నారు. ఈ విషయంలో జర్మన్ సామ్రాజ్యవాదులు, తమ [illegible] విఘమాలమబట్టే మిత్రరాజ్యాలనుకూడా అంచ నావేస్తున్నారు. ఈ రాజ్యాలలో ఏదో ఒకటి తమ వలలో చిక్కకపోతుందా అని వారి ఆశ.

కర్తవ్యం

"ఫాసిస్టుముఠా నాశనం కావడానికి సిద్ధంగావుంది. అంతమాత్రంచేత దానంతటదే ఈ ముఠా నాశనమయి పోతుందని మనం భావించకూడదు. గత అయిదారు నెలలలో తగిలినట్లు, తూర్పు పడమరలనుండి మరి రెండు మూడు గట్టిదెబ్బలు తగిలిననాడే, నాజీజర్మనీ పతనం కాగలదు. కాబట్టి సోవియట్ ప్రజలు, రెడ్ ఆర్మీ, మిత్రరాజ్య సేనలు, ఇంకా కఠినతర సంఘర్షణల నెదుర్కోవలసివుంది. శత్రువును ఓడించడానికి, శాంతిని అనుభవించడానికి, వీరు తమ సర్వ శక్తుల్ని సమీకరించాలి.

ఇప్పటి యుద్ధంలాంటి యుద్ధాలలో ఎవరూ చేతులు ముడుచుకొని కూర్చోకూడదు. ఏమాత్రం వెనుకబడినా—దెబ్బతింటామన్న సంగతి మరచిపోకూడదు." అనిచెప్పి రెడార్మీ సైనికులు, సేనాధిపతులు ఎక్కువ నిపుణతను సంపాదించాలనీ, సేనల ప్రధాన కార్యాలయాల సామర్థ్యాన్ని హెచ్చించాలనీ హెచ్చరించాడు.

శీతాకాల యుద్ధంలో సాధించిన విజయాలను సుస్థిరం చేసుకోవడమేకాకుండా, ఒక్క అంగుళమైనా తిరిగి శత్రువులకు చిక్కకుండా చూడాలనీ, అంతిమ విజయాన్ని సాధించగల యుద్ధాలు రానున్నాయి. వాటికి సిద్ధపడాలనీ ఉద్బోధించాడు. శత్రువు మీద నిర్దాక్షిణ్యంగా పగసాధించాలని గెరిల్లాలను కోరాడు.

మొన్నటివిషయాలు

రానున్న సంఘటనలకు ఈ ఉపన్యాసం తొలి పలుకు అనడానికి ఏలాంటి సందేహం అక్కర్లేదు.

కామ్రేడ్

తాపీ మోహన్ రావ్

రాజకీయంగా, ప్రజాపక్షంలో ఐకమత్యం సుస్థిరం కావడానికి స్టాలిన్ ఉపన్యాసం ఎంతో తోడ్పడగలదు.

కొద్దిరోజులక్రిందట, లండనులోని పోలెండు ప్రభుత్వం తెచ్చిపెట్టిన తగాదా ప్రజాపక్షంలో కలతలు కలిగించింది. నాజీల విషప్రచారం యొక్క నిజానిజాలను పరిశోధించడానికి పోలెండు మంత్రివర్గం ప్రయత్నించడం, నాజీలపాటకు తాళం వేయడమే అవుతుందని సోవియట్ప్రభుత్వం హెచ్చరించి నప్పటికీ, ఆ మంత్రివర్గం తన ప్రయత్నాలను మానలేదు. అ పైని సోవియట్ ప్రభుత్వం ఈ మంత్రివర్గ తో తెగతెంపులు చేసుకోక తప్పిందికాదు. సోవియట్ ప్రజ తనరక్తం ధారపోసి, ఈ యుద్ధంలో ప్రపంచ ప్రజావిజయాన్ని సాధించడానికి కృషిచేస్తున్నారు. అలాంటి వారిమీద ఈ పోలెండు మంత్రివర్గం లేని పోని నిందలను మోపడానికి ప్రయత్నిస్తూంది — సోవియట్ ప్రభుత్వంమీద ఒత్తిడితెచ్చి, సోవియట్ ప్రదేశంలోని కొంత భాగాన్ని సంపాదించాలనే ఉద్దేశంతోనే వీరిలా చేస్తున్నారని సోవియట్ ప్రభుత్వం, సందేహానికి తావులేకుండా ప్రకటించింది. దానితో పోలెండు మంత్రివర్గం నెత్తిమీద ఖండనవర్షం కురిసింది. వెర్రిమొర్రి సమాధానాలు చెప్పి, ఆ మంత్రివర్గం తన పరిశోధన ప్రయత్నాలను వదలుకొంది. కాని, ఇలా వదలుకోవడంలో, పోలెండు మంత్రివర్గం మరోసమస్యను లేవదీయడానికి ప్రయత్నించింది — సోవియట్ దేశంలో ఉన్న పోలెండు ప్రజల్నందర్నీ అక్కడనుంచి పంపించి వేయాలట — ఎక్కడికో? దీనినిబట్టిచూస్తే ఈ మంత్రివర్గంయొక్క చీడపురుగు లక్షణం ఒకంతట వదలదనడం స్పష్టమవుతూంది. అమెరికా, బ్రిటిష్, ప్రభుత్వాలు మధ్యవర్తులుగా వుండి సోవియట్, పోలెండు, ప్రభుత్వాలకు తిరిగి రాజీ కుదర్చడానికి ప్రయత్నిస్తున్నాయని వార్తలు. ఈ సందర్భంలో యూడెన్ వెళ్లు, స్టాలిన్లు కలుసుకుంటారనికూడా ఒకవార్త. ఏది ఎలాగున్నా, ఇప్పటి పోలెండు మంత్రివర్గంలాంటి వర్గాలు ప్రజాపక్షంలో వుండడం, మిత్రరాజ్యాల ఐకమత్యానికి భంగకరమని సోవియట్ ప్రభుత్వ ప్రకటన స్పష్టం చేసింది తత్ఫలితంగా, పోలెండు మంత్రివర్గాన్ని మార్చాలనే కోరికకూడా మొలకెత్తింది.

సోవియట్ ప్రభుత్వం తీసుకున్న తీవ్రచర్య, పోలెండు మంత్రివర్గానికి వ్యతిరేకంగా అన్నివైపుల రేగిన తుపాను — వీటిఫలితంగా, ప్రజాపక్షంలోని సామ్రాజ్యవాద వర్గాలకు, ఇక తమ ఆటలు అంతగా సాగవనేవిషయం స్పష్టమయి వుంటుంది.

నాంది

ఇప్పుడు స్టాలిన్ వుపన్యాసం ఈ విషయాన్ని ఇంకొంచం స్పష్టంచేసింది. మిత్రరాజ్యాల్లో ఏ ఒక్కటైనా తమ వలలో పడకపోతుందా అని జర్మన్ సామ్రాజ్యవాదుల ఆశ అనీ, ఇలా ఆశించడంలో వారు, తమకు మిత్రరాజ్యాలకు వున్న భేదాన్ని గుర్తించడంలేదనీ స్టాలిన్ చెప్పాడు. ఏమిటీ భేదం? ఇటు అక్షరాజ్యాల ప్రజలు ఫాసిస్టు శక్తుల చేతిలో కీలుబొమ్మలుగా పడివున్నారు. కాని, అటు మిత్రరాజ్యాలలో సామ్రాజ్యవాద వర్గాలు ప్రజాశక్తుల మధ్య బందీలుగా యిరుక్కుపోయాయి. అంతేకాదు. ఈరాజ్యాల ప్రజలు, తమ తమ ప్రభుత్వవర్గాల మనోభావాలెలా వున్నప్పటికీ, తాము మాత్రం తమకు శాశ్వత శాంతి సౌఖ్యాలను చేకూర్చగల మార్గాన్ని అనుసరించి, శక్తికొలది ముందుకు సాగుతున్నాయి. ఉదాహరణకు: పోలెండు మంత్రివర్గం ఎలాంటి పన్నాగాలు పన్నుతున్నా, పోలెండు ప్రజలు గెరిల్లా దళాలుగ ఏర్పడి, సోవియట్ గెరిల్లాలతో చేతులు కలిపి, నాజీ నరహంతకుల పనిపట్టిస్తున్నారు. రష్యాలోని పోలెండు ప్రజలు "పోలెండు దేశ సేవకుల సంఘం"గా ఏర్పడి, రెడార్మీకి అన్నివిధాల సాయం చేయడానికి సిద్ధంగా వున్నారు. యుగోస్లావియా ప్రభుత్వం ద్రోహి మిహైలోవిచ్ నే ఆరాధిస్తున్నా, ఆ దేశ ప్రజలుమాత్రం గెరిల్లా దళాలుగ ఏర్పడి, మిహైలోవిచ్కి, ఫాసిస్టు పశువులకు, తగిన పాఠం నేర్పుతున్నారు. అన్నిటికన్నా [illegible] ప్రజల భావాలు ఎలావుంటాయో, [illegible] శాంతింపచేయడమో అని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వేయి కళ్ళతో కనిపెట్టుకొని ఉండరు. వీటన్నిటిని బట్టిచూస్తే, హిట్లరుకి అనుకూలపడే శక్తులు ప్రజాపక్షంలో ఏమాత్రం మిగిలివున్నా, అవి తమ ఇష్టం వచ్చిన ఆట ఆడలేని స్థితిలో వున్నాయని గ్రహించవచ్చు. మొన్నటి పోలెండు మంత్రివర్గం ఉదంతం ఇందు కొక నిదర్శనం.

ఈ అంశాన్ని స్పష్టంచేసి, కామ్రేడ్ స్టాలిన్ నాజీ సేనలు పూర్తిగా ఓడిపోయి, జర్మనీ లేశరహితంగా లొంగిపోయినంతవరకు శాంతి లేదన్నారు.

విజయం ఏ పరిస్థితుల్లో?

ఈ విజయం ఎలాంటి పరిస్థితుల్లో సాధ్యమౌతుంది అన్న విషయంకూడా స్టాలిన్ స్పష్టపరిచాడు. ఇటు రెడార్మీ తీస్తున్న దెబ్బ, అటు మిత్రరాజ్య సేనలు తీస్తున్న దెబ్బ, ఒక్క దెబ్బగా మిళితమయాయని స్టాలిన్ అన్నాడు. అంతమాత్రంచేత నాజీలకు చావు దెబ్బ తగిలిందనుకోకూడదని వెంటనే హెచ్చరించాడు. చావుదెబ్బ తీయాలంటే, స్టాలిన్గ్రాడ్లాంటి దెబ్బలు మరి రెండు మూడు తగలాలన్నాడు.

ట్యునీషియా విజయాలు ఎన్నదగినవే. కాని, యూరప్ ఖండంలో, మిగిలివున్న నాజీ ప్రధాన సేనలకు గట్టిదెబ్బతగిలిననాడే, నాజీల వినాశనం ప్రారంభం కాగలదు. యూరప్లో రెండో రంగం ఏర్పడిన నాడే, అంతిమ విజయాన్ని తెల్పగల ఘటనలు ప్రారంభం కాగలవు. స్టాలిన్ మాటల భావంయిది.

ఈ అంతిమ పోరాటంలో రెడార్మీ తన పాత్రను తాను నిర్వహించడానికి సిద్ధపడుతూంది. కూబాన్లో తీవ్ర యుద్ధాలు మళ్ళీ ప్రారంభమయాయి. ఈ దెబ్బతో ఆ రంగాన్ని శత్రుశేషంలేకుండా తుడిచి వేయడానికే రెడార్మీ ప్రయత్నిస్తుంది. ఇతర రంగాలలో అంతా తీవ్ర సన్నాహాలే.

ట్యునీషియాలో

ట్యునీషియాలో ఉత్తరాన, దక్షిణ రంగాల్లో, జర్మన్ సేనల ఎదురుదాడులన్నిటిని తిప్పి కొట్టేసి, మిత్రరాజ్య సేనలు ముందుకుపోయాయి. ఉత్తర ట్యునీషియాలో ట్యునిస్, బెజెర్టానగరాలకు పోయే మైదానానికి కవచంగా రక్షణ అయిన లాంగ్ స్టాప్ కొండను ప్రథమ బ్రిటిష్ సేన వశపరచుకొని, అక్కడ నుంచి కొంతదూరం ముందుకు పోయింది. జర్మన్ సేనల్ని ఈ రంగంలో చీలదీయడానికి ప్రథమ సైన్యం ప్రయత్నించింది. ఈలోగా మధ్య రంగంలో ఫ్రెంచి సేనలు పాంట్డుఫాహ్ నగరాన్ని సమీపిస్తున్నాయి. అమెరికన్ సేనలు మాటూర్ని సమీపిస్తున్నాయి. కాని, నిన్న మొన్నటి వార్తలుచూస్తే జర్మను సైన్యాలు ఎదురుతిరిగి దక్షిణాన బ్రిటిష అష్ట సైన్యాన్ని, ఉత్తరాన ప్రథమ సైన్యాన్ని కొద్దిగా వెనక్కు నెట్టాయని తెలుస్తుంది.

3-5-43

(5 వ పేజీ తరువాయి) నెలా దిద్దుకోవాలో తెలియ జెప్పారు వలంటీర్లు గూడా మహాసభలో తమ అనుభవాలను గూర్చి, వారివారి గ్రామాల్లో కిరసనాయిలు అహారసమస్యలను యేవిధంగా పరిష్కరించింది చెప్పారు సరియైన శిక్షణ, అనుభవం లేకపోయినప్పటికీ, వాలంటీర్లు చాలా క్రమశిక్షణతోనే ప్రవర్తించారు జిల్లా చరిత్రలో 2 వేలమంది వలంటీర్లు రాలీచేయబడుట ఇదే ప్రథమపర్యాయం. దొంగతనాలు, త్రొక్కిడిలేకుండా ప్రేక్షకులను చక్కగా కూర్చోబెట్టారు రాత్రులయందు పందిరిచుట్టు కావలా ఉండి యెట్టి అల్లరులు జరుగకుండా జాగ్రత వహించారు. పోగొట్టుకున్న వస్తువులను వాలంటీర్లు అప్ప జెప్పి, రైతుసామాన్యం యొక్క ప్రశంసను పొందారు.

ఏ. ఆర్. పి. ప్రదర్శనం

వలంటీరు ర్యాలీ ముగిసిన తరువాత బెజవాడ ఏ. ఆర్. పి. దళంవారు ఏ. ఆర్. పి. ప్రదర్శనాన్ని గావించారు. ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఈప్రదర్శనాన్ని చూశారు. విమానదాడి జరిగినప్పుడు కందకాల్లోనూ, ఇండ్లలోనూ ఎలా కూర్చోవాలో, భూమిమీద ఎలా పడుకోవాలో చూపించబడింది. పొగతో నిండి పోయిన ఇండ్లలోనుండి స్పృహతప్పిపోయిన మనుష్యులను ఏవిధంగా రక్షించాల్సింది, మేడమీదనుంచి ఏవిధంగా తాడుమీద దిగాల్సింది, ఏఆధారం లేనప్పుడు ఎలా దూకాలిసింది, స్త్రీ పురుషులచే చూపించబడింది. వివిధరకాలయిన మంటలను, ఇసుక స్టిరప్పంపులతో మంటలనార్పేవిధం గూడ చూపించబడింది.

ఏర్పాట్లు

సభాప్రదేశంలో ఒక హాస్పిటల్ యేర్పాటుచేశారు. అందు ముగ్గురు డాక్టర్లు రాత్రింబవళ్ళు సేవచేశారు. అంటువ్యాధులు రాకుండా ప్రత్యేకజాగ్రత్త తీసుకోబడింది. శాలూకాంపాటిగా, తెలిగేట్లకు వలంటీర్లంతకు [illegible] ప్రత్యేక వసతులు యేర్పాటు చేయబడ్డాయి.

కృష్ణాజిల్లా సప్తమ రైతు మహాసభ

"ఇది మరొక భాక్రా సమావేశం"

— స్వామీ సహజానంద్

కృష్ణా జిల్లా సప్తమ రైతు మహాసభ, గుడివాడ తాలూకా పాములపాడుగ్రామంలో, ఏప్రిల్ 29, 30 వ తేదీలలో జరిగింది. ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు, కామ్రేడ్ కడియాల గోపాలరావు సభ కధ్యక్షత వహించారు. అఖిలభారత రైతుసంఘ ప్రధాన కార్యదర్శి, స్వామి సహజానందసరస్వతి సభను ప్రారంభించారు. సభను ప్రారంభించేముందు సహజానంద్ అన్న మాటలివి: "నేను మరియొక భాక్రా సమావేశం [illegible]. దీనిని చూస్తే చిత్రమౌతోంది. ఇది [illegible] సమావేశమని. భారతదేశ రైతాంగ చరిత్రలో, ఒక జిల్లా రైతుమహాసభకు 15 వేలమంది రైతులు వచ్చుట ఇదే ప్రథమ పర్యాయం. వారిలో 3 వేలమంది కూలీలు. 2 వేలమంది స్త్రీలు గూడ ఉన్నారు.

రైతు మహాసభకు ఇంతమంది కూలీలు హాజరవడం ఇదే ప్రథమ పర్యాయం. రైతు కూలీ సామరస్యంకోసం ఇంతకాలంనుండి రైతుసంఘాలు, వ్యవసాయ కూలిసంఘాలు చేసిన కృషియొక్క ఫలితమే ఇది. రైతులు, కూలీలు, కులసాంప్రదాయాలను వదలి [illegible] కూర్చున్నారు; కలిసి భోజనం చేశారు. [illegible] వారికి, రైతుకూలీ సామరస్యం ఎంత చేరువను ఉందో బోధపడింది.

అంతేగాక, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, అహార సంక్షోభం వల్ల స్త్రీలలో కలిగిన సంచలనమే 2000 మంది స్త్రీలు సభలో పాల్గొనడానికి కారణం. స్త్రీలకు గూడ, దేశాన్ని మార్చివేస్తున్న ఈఅహారసంక్షోభాన్ని [illegible] ఎంత అదుర్దాఉందీ దీన్నిబట్టి రుజువవు[illegible].

అంతులేని ఉత్సాహం

[illegible] ప్రాంతాలనుండి రైతులు ప్రచారం చేసుకొంటూ, దళాలుగా, 30 వ తేదీ ఉదయానికి సభాప్రదేశానికిచేరారు. ముఖ్యంగా దివితాలూకానుండి వేయి [illegible], 35 మైళ్ళు కాలినడకను ప్రయాణంచేసి, [illegible], రైతుపాటలు వినోదాలతోను, ప్రచారం చేసుకొంటూ, మండు టెండలలో 10 గంటలకు, ఉత్సాహంతో "కయ్యూరునగరం"లో ప్రవేశించి, రైతునినాదాలు ప్రతిధ్వనింప జేశారు. తిరువూరు, మునగాల, నందిగామ, తాలూకాలనుండి కూడ రైతుదళాలు వచ్చినవి. సభ ప్రారంభసమయానికి, 15 వేలమంది రైతులతో కయ్యూరునగరు కిటకిటలాడిపోయింది. సభాప్రదేశానికి, రైతుహక్కులకొరకు పోరాడుటలో ఉరికంబాల మెక్కిన కయ్యూరు వీరుల సంస్మరణ చిహ్నంగా, "కయ్యూరు నగర్" అని పేరు పెట్టారు. ఆనగరానికి రెండు గేట్లు. దక్షిణపుగేటుకు కామ్రేడ్ "వెంకటేశ్వర్లు (పర్వతనేని) గేట్" అని, ఉత్తరపువైపు గేటుకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులుగా పనిచేసి [illegible] అయిన కొమ్మారెడ్డి సత్యనారాయణ స్మృతి చిహ్నంగా, "కొమ్మారెడ్డి గేటు" అని పేరుపెట్టారు.

పశు ప్రదర్శనం

29 వ తేదీన పశు ప్రదర్శనం జరిగింది. రైతు మహాసభలలో యిదియొక నూతన పోకడ. జిల్లాలో ఉన్న రైతుసామాన్యమంతా యీ ప్రదర్శన మెక్కువగా ఆకర్షించింది. చాలమంది రైతులు ఎడ్లు,ఆవులు, దున్నలు, మొదలయిన పశువులను ప్రదర్శనానికి గొని వచ్చారు. దుక్కి దున్నుటలోను, బరువు లాగుటలోను, పరుగులలోను, పాలుయిచ్చుటలోను, మేలైన వాటికి బహుమతు లీయబడినవి. వ్యవసాయ పనిముట్ల పోటీలో, అందుకై ఉండి కూడ చక్కటి బండిమోకు తయారుచేసిన ఒక దోనసాడు రైతుకు ప్రథమబహుమతి ఇయ్యబడింది పశువుల పెంపకంవిషయంలోను, పశు సంపదాభివృద్ధికై రైతు చేయవలసిన కృషిని గురించి, పశువైద్యంలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ వెలిగొళ్ళ వెంకటప్పయ్యగారు ఉపన్యసించారు. జిల్లా రైతుసంఘాధ్యక్షులు, కామ్రేడ్ ముక్కామల నాగభూషణంగారు అధికాహారోత్పత్తినిగురించి గంభీరోపన్యాస మిచ్చారు. ఈ ప్రదర్శనానికి సుమారు 8 వేలమంది రైతులు, సూరప్రదేశాలనుండి వచ్చారు.

దీనికితోడు ప్రభుత్వ వ్యవసాయశాఖవారు, ఎరువులు, విత్తనాల, ప్రదర్శనాలుపెట్టి, రైతులకు వాటి ఉపయోగము, ప్రాముఖ్యతనుగూర్చి బోధించారు.

ఊరేగింపు

30 వ తేదీ ఉదయం బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో 2 వేల మంది వలంటీర్లు, 2 వేల మంది రైతులు, పాల్గొన్నారు. 3 పంక్తులలో, ఒక మైలు దూరంవరకు వ్యాపించింది. రైతు నినాదాలతో, పాటలతో, దోసపాడు-పాములపాడు గ్రామాలు ప్రతిధ్వనించాయి. వేలకొలది ఎర్రజెండాలు రెపరెప లాడుతూ ఎగురుతూంటే, చూడటానికి కన్నుల పండువుగా వున్నది. ఊరేగింపులో స్త్రీలుకూడా 300 మంది పాల్గొన్నారు. ఇంత పెద్ద ఊరేగింపు జరుగుతుండగా, మహాసభను భగ్నంచేయు తలంపుతో జిల్లాలో వివిధప్రాంతాలనుండి వచ్చిన 40 మంది రైతుసంఘ విచ్ఛేదకులు, పార్వర్డుబ్లాకు ముఠావారు, నల్లజెండాలు ప్రదర్శించారు. ఏదోవిధంగా కొట్లాట పెట్టుకోవాలని ప్రయత్నంచేశారు. కామ్రేడ్ రాజేశ్వరరావు ప్రశాంతంగా ఊరేగింపును నడపాలని యెంత ప్రయత్నించి నప్పటికీ, కొంతదూరం వెళ్ళాక నల్లజెండావాళ్లు రెచ్చిపోయి దెబ్బలాట సాగించారు. అప్పుడు, తప్పనిసరిగా, ఆత్మరక్షణకోసం బలాన్ని ప్రదర్శించవలసివచ్చింది. నల్లజెండావాళ్లు జెండాలు, బ్యానర్లు వదిలేసి, కాళ్ళకు బుద్ధిచెప్పారు. రైతులంతా నల్లజెండావాళ్ళు చేసిన యీ చర్యలను తీవ్రంగా ఖండించారు.

కామ్రేడ్

కె. చలపతిరావు

వలంటీరు ప్రదర్శనం - జండా ప్రతిష్ఠాపన

ఊరేగింపు అనంతరం, విశాలమైన ప్రదేశంలో, వలంటీరు ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది. మొత్తం 2 వేలమంది వలంటీర్లు మార్చిచేశారు. ఈ వాలంటీర్లలో రైతు,కూలీ, కార్మికయువకులు,స్త్రీలు, అందరూ ఉన్నారు, అందరూ, కుల మత భేదాలు పాటించకుండా కలసి మెలసి తిరిగారు; కలిసి భోజనంచేశారు. జాతీయైక్యత సాధ్యమవుతుందని చెప్పడానికి ఇదొక ప్రబల నిదర్శనం. కామ్రేడ్ సుందరయ్య యెర్రజెండాను ఎగురవేసి, జెండాప్రాముఖ్యతను గూర్చి, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను గూర్చి నేడు దేశాన్నెదుర్కొన్న బ్రహ్మాండమైన ఆహార సంక్షోభాన్ని పరిష్కరించుటకు రైతుల కర్తవ్యాన్ని గూర్చి ఉపన్యసించారు.

మహాసభ ప్రారంభం

మధ్యాహ్నం 3 గంటలకు మహాసభ ప్రారంభమయింది. అప్పటికి రెండు ఎకరముల పందిరి రైతు కూలీ ప్రజలతో కిటకిటలాడిపోయింది. రైతాంగ గేయాలు పాడిన తరువాత, ఆహ్వాన సంఘాధ్యక్షులు సూరపనేని వెంకటశేషయ్య ప్రతినిధులకు, అధ్యక్షునికి, ప్రారంభకులకు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన రైతులకు స్వాగతమిస్తూ తమఉపన్యాసాన్ని చదివారు.

విఖ్యాత అఖిలభారత రైతు సంఘ ప్రధాన కార్యదర్శి, స్వామి సహజానంద సరస్వతి సభను ప్రారంభిస్తూ హిందీలో ఉపన్యసించారు.

స్వామిజీ తన ప్రారంభోపన్యాసంలో యిలా చెప్పారు: "నేను రైతు ఉద్యమంలో ప్రవేశించడానికి ముందు, సన్యాసాశ్రమంలో ఉండేవాణ్ణి. కాని, రైతు తన నిత్యజీవితంలో అనుభవించే బాధలను కళ్ళార చూచిన తరువాత రైతుఉద్యమంలో పనిచేయ సంకల్పించుకున్నాను. కష్టజీవుల నాదరించని ఈ సమాజాన్ని మార్చాలనే దృఢనిశ్చయం నాలోకలిగింది. షాహుకార్లకూ ఆఫీసర్లకూ జమీందార్లకూ, అందరికీ తిండిపెట్టేది రైతు. అట్టి రైతు తింటున్నాడా, లేదా? అని యెవరూ ఆలోచించడంలేదు. ఇటువంటి తన నికృష్ట జీవితంయెడల విరాళతో నిట్టూర్పు విడుస్తున్నాడురైతు మా బీహారులో దర్భంగా జమీందారువద్ద ఒకరైతు కుక్కకు మాలీసు చేస్తుంటే, చూచాను. కుక్కకెందుకలా సేవచేస్తున్నావని అడిగితే,నాబ్రతుకు కుక్కబ్రతుకుకంటె నీచమైనది—వచ్చే జన్మలో కుక్కగా పుట్టాలని వుంది, అని అతడు జవాబిచ్చారు. ఈ విధంగా విశాళతో కుంగిపోతున్న రైతును ఉద్ధరించడానికి నేను కంకణం కట్టుకున్నాను ....

రైతుసంఘం తమ సంఘాన్ని, తమ ఉద్యమాన్ని, బలపరచుకొంటేనే తమ హక్కుల్ని నెరవేర్చు కొనగల్గుతాడు. కృష్ణా, గుంటూరు, గోదావరి, జిల్లాలనుండి 470 వేల టన్నుల బియ్యం ఎగుమతి అయిందని విన్నాను. రైతులు ఈ ధాన్యాన్ని అమ్మేటప్పుడు తమ నిత్యజీవితావసరముల సంగతి చూచుకున్నారా? లేదు. ఫలితం: సంవత్సరం పొడుగునా తిండిలేక అవస్థపడ్డం. రాయలసీమ పరిస్థితులవింటే కడుపు తరుక్కుపోతుంది. ఈ మండు వేసవిలో కరువుపనుల వద్ద రోజల్లా పనిచేస్తే, కూలి 0-2-6 లా? అదయినా, అందరికీ దొరుకుతుందా? లేదు. రైతులంతా యేకమై, పీటివ వధలు కల్పించాలనీ, కరువునివారణపనులు స్థాపించాలనీ, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

అఖిలభారత రైతుసంఘంలో కలిగిన రాజకీయ విభేదాలవల్ల ఒకప్పుడు రైతుసంఘాలలో పనిచేసినవారే (రంగాముఠా) ఈనాడు రైతుఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయజూస్తున్నారు. యుద్ధం సామ్రాజ్యవాద దశలో ఉన్నప్పుడు మనం యుద్ధాన్ని వ్యతిరేకించాం. కాని, యూరోపియన ప్రపంచాధిపత్యం కొరకు పెనగులాడుతూన్న ఫాసిజాన్ని నాశనం చేయడానికి యుద్ధకృషికి తోడ్పడాలంటున్నాం. ఇదే అఖిలభారత రైతుసంఘం యొక్క విధానం. కాని, యుద్ధంలో ఫాసిజాన్ని జయప్రదంగా ఎదుర్కోవాలంటే, జాతీయ ప్రభుత్వం అవసరం. అందుకు గాంధీజీ మొదలైన కాంగ్రెసు నాయకుల్ని విడుదలచేయాలని మనం ప్రభుత్వం మీద ఒత్తిడితేవాలి.

కామ్రేడ్ కడియాల గోపాలరావు తన అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు: "మన మాతృదేశం అత్యంత ప్రమాద పరిస్థితుల్లో ఉన్న సమయంలో మనంసమావేశమవుతున్నాం. జాతీయోద్యమాన్ని నాశనం చేయ తలపెట్టిన సామ్రాజ్యవాదం కాంగ్రెసు నాయకుల్ని అరెస్టుచేసి, కాంగ్రెసు జపాన్ అనుకూల సంస్థ యని దుష్ప్రచారం ప్రారంభించింది. దేశభక్తులు ఆవేశపరవశులై, దేశరక్షణకు భంగం కలిగించే విధ్వంసకచర్యలకు పూనుకున్నారు జపానుకు ఏజంట్లయిన పంచమాంగదళం ఈ అవకాశాన్ని వినియోగించుకొని, విధ్వంసక చర్యలకు ప్రోత్సాహమిచ్చింది. కాని, దేశభక్తులు రాను రాను తమ పొరపాటును గ్రహించి, అఖిలభారత రైతుసంఘం యిచ్చిన కార్యక్రమాన్ని అంగీకరించ ప్రారంభించారు. గాంధీజీ వైస్రాయికి వ్రాసిన లేఖవల్ల, కాంగ్రెసు [illegible] వ్యతిరేకం అని తెలుసుకున్నారు. రైతులు తమ రయితు సంఘం యొక్క [illegible] ప్రజల సహకారంతో ఫాసిజాన్ని నాశనం చేసే నిమిత్తం, ఇతరసంస్థలతో చేతులుకలిపి, కాంగ్రెసు నాయకుల్ని విడుదలచేయించుకొని, [illegible] మైన జాతీయరక్షణకు పునాదులు వేయవలసి [illegible]. నేడు దేశంలో ఏర్పడ్డ అహారపదార్థాల [illegible] ప్రభుత్వం సరిగా పరిష్కరించలేక పోతూంది. [illegible] వల్ల దేశంలో లూటీలు—అలకల్లోలం [illegible] జపాన్ ఆక్రమణకు, అనుకూల పరిస్థితు[illegible]ద్దాయి. ఈ ప్రమాదాన్ని రైతులు [illegible] ఇతర సంస్థల సహకారంతో అహారాన్ని [illegible] మధ్యకు తెచ్చుకోవలసిన బాధ్యత ఉంది ప్రతి [illegible] మునోను రైతులు, ఇతర ప్రజాసామాన్యం [illegible] ఆహార కమిటీలను నిర్మించుకోవాలి గ్రామాల [illegible] వద్ద ధాన్యాన్ని నిల్వచేసుకోవాలి. కరువు [illegible] నెదుర్కోవడానికి పంటలను అధికంగా పండించ[illegible] బంజరు భూముల్ని కూలీలచే సాగు చేయిం[illegible] ఈపనులు చేయడానికి, గ్రామాలలో లూటీలు జరగకుండా కాపాడడానికి, రైతు యువకులు ప్రచార దళాలలో చేరి పనిచేయాలి.

తీర్మానాలు

జమీందారీ యస్టేట్లలోని జలాధారముల అభివృద్ధికిగాను మద్రాసుప్రభుత్వం ప్రకటించిన బిల్లుకు [illegible]దం తెలుపుతూ, రైతుల ఉపయోగం నిమిత్తం [illegible] ల్లుగో కొన్ని సవరణలు గావించాలని తీర్మానించ బడింది. మద్రాసుప్రభుత్వం రీసెటిల్మెంటు, శిస్తును ప్రస్తుతపరిస్థితులలో, రైతులవద్ద వసూలుచేయడం అహారపదార్థాల అధికోత్పత్తికి భంగకరం కాబట్టి, వాటి వసూళ్ళను నిలుపవలసిందని కోరుతూ మరొక తీర్మానం గావించబడింది. రైతు-కూలీల సామరస్యం కొరకు కృషి చేయవలసిందని రైతుల్ని హెచ్చరిస్తూ ఒక తీర్మానం, బుడమేరు ప్రాజెక్టుపని ప్రారంభించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం, చేయబడ్డాయి. ఇవిగాక, అహారసమస్య, పంటల అధికోత్పత్తి, భోగాకుబిల్లు, ప్రస్తుతరాజకీయ ప్రతిష్టంభన — యీ విషయాలపై తీర్మానాలు గావించబడ్డాయి.

రాయలసీమ కరువునివారణ నిధికి రు 61-3-0 మహాసభలో వసూలు చేయబడింది.

బహుమతులు

చివరకు పోటీలలో గెలుపొందిన పశువులకు అధ్యక్షునిచే బహుమతులు యివ్వబడ్డాయి. ఇది రైతులందరిలోను ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది.

వైజ్ఞానిక కార్యక్రమం

29వ తేదీ రాత్రి 30వ తేదీ రాత్రికూడ వైజ్ఞానికప్రదర్శనంజరిగింది. 29వ తేదీ రాత్రిబుర్రకథ దివితాలూకా కామ్రేడ్సుచే చెప్పబడింది. 30వ తేదీరాత్రి మరల యువజన విద్యార్థిసంఘాల అధ్వర్యాన పాటలు, చిత్రవిచిత్ర వేషాలువేయబడ్డాయి. గుంటూరుజిల్లా కామ్రేడ్సు బుర్రకథచెప్పారు. రాత్రి 2 గంటలవరకు 10 వేలమంది రయితులు వైజ్ఞానిక కార్యక్రమం పూర్తయ్యేవరకు నిశ్శబ్దంగా వున్నారు దీనిద్వారా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రైతులు తమ కర్తవ్యాన్ని సులభంగా గుర్తించేటట్లు చేయుటకు వీలుపడింది.

వలంటీరు ర్యాలీ

మరునాడు, మే 1 వ తేదీని వేయిమంది వలంటీర్ల సమావేశం జరిగింది కామ్రేడ్ చండ్ర రాజేశ్వరావు ప్రస్తుత దేశపరిస్థితులు, అహారసంక్షోభం ద్వారా వచ్చే అరాచకాలు, అల్లరులు, అవి రాకుండా చేయడానికి, ప్రజలను కాపాడడానికి, వలంటీరుదళాల ఆవశ్యకత కర్తవ్యాలను గురించి ఉపన్యసించాడు. వలంటీరు దళాలు చక్కని క్రమశిక్షణతో సైన్యమువలె పని చేయాలని ఉద్బోధించాడు సమావేశ సందర్భంలో అనుభవం లేకపోవుటచేత వలంటీరుదళాలు గావించిన లోపాలను చూపి వాటి (తరువాయి 4 వ పేజీలో)

★ కార్మిక లోకం

దేవుడు వరమిచ్చినా, పూజారి వరమీయడంలేదు

రోజురోజుకూ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కార్మికులకు దినమొక గండంగావుంది. ఇచ్చే జీతాలు చాలక అనేకయిక్కట్లు పడుతున్నారు. "ప్రభుత్వం నిర్ణయించిన కరువు భత్యం దాందో?" అని కార్మికులు గగ్గోలు పెడుతుంటే, "దేవుడు వరమిచ్చినా, పూజారి వరమివ్వటంలేద"న్నట్లు స్థానికాధికారులు ఆకరువు భత్యాన్ని కూడా కార్మికులకు అందనీయటంలేదు. మిల్లుల్లో షావుకార్లు "ఇవనేమిరా" అంటున్నారు.

ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో కార్మికులు కరువుభత్యంకై తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు.

గుంటూరు జ్యూట్ మిల్లు

గుంటూరు జ్యూట్ మిల్లులో 950 మంది పనిచేస్తున్నారు. ధరలు విపరీతంగా పెరిగినా, వీరికి కూలి ఏ చట్టానికి యజమానులు అంగీకరించలేదు. సమ్మెలు, మొదలైన ఆందోళన జరిగిన తర్వాత యజమానులు మాటకి రూ. 12½ చొప్పున జీతం పెంచారు. ఐనా, ధరల పెంపుదలముందు యీజీతపు పెంపుదలబొత్తుగా చాలటం లేదు.

గోనెలకు ధరలు విపరీతంగా పెరగటంవల్ల షావుకార్లు ఇదివరకటి కంటె 100కి 160 వంతు లాభం పొందుతున్నారు. కార్మికుల పరిస్థితి చూస్తే, జీవితపరిస్థితి మునుపటికంటె 100 కి 175 వంతు పెరిగింది.

అయినా షావుకార్లు మాటకి 12½ రూపాయల కంటె ఎక్కువ ఇవ్వం పొమ్మంటున్నారు. ఇంతటితో ఊరుకోక, కార్మికుల్ని అనేక అవస్థలు పెడుతున్నారు. వర్షాలు వచ్చినా, వడగాడ్పులు కొట్టినా, తలదాచుకోడానికి ఒక షెడ్డు కూడాలేదు కట్టించిన షెడ్లను [illegible] ఉపయోగించుకుంటున్నారు. వైద్య [illegible] దెబ్బలు తగిలి అవస్థలు పడుతున్నాసరే, సెలవులివ్వరు. ఇంజను ఆగిపోయినా మస్తరు లేదు.

ఇకఆడవాళ్ళఅగచాట్లకు అంతేలేదు. ఇంటిబూతులు తిట్టుంటారు. పసిపిల్లల్ని పడుకోబెట్టటానికి చోటు ఉండదు. వెంటనే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని, కార్మికుల కోర్కెల్ని నెరవేర్చాలి. యుద్ధానికవసరమైన గోనెల ఉత్పత్తి కుంటుపడకుండా చూడాలి.

నూజివీడు పంచాయతీబోర్డు కార్మికులు

13-4-43 వ తేదీన జరిగిన నూజివీడు పంచాయతీబోర్డు కార్మికసంఘ సాధారణ సమావేశంలో ఇలా తీర్మానించారు.

"ప్రభుత్వం కరువుభత్యంక్రింద రు 6-8-0 మంజూరు చేస్తే, మాకు అయిదురూపాయలు మాత్రమే యిస్తున్నారు. ఇందువల్ల కరువుభత్యం యొక్క ఫలితాన్ని మేము అనుభవించలేకున్నాము ప్రభుత్వనిర్ణయం ప్రకారము మాకు రావల్సినదాన్ని మాకివ్వాలి."

దీనికితోడు మస్తరు వేయాల్సిన సమయానికి అరగంటముందే మస్తరువేస్తూ, ఏమాత్రంఆలస్యంగా వచ్చినానాగాలుకూడా వేస్తున్నారు. నెలాఖరున ఇలాంటి నాగాలకు జీతం విరగ్గోస్తున్నారు. శానిటరీ ఇనస్పెక్టర్లు కార్మికులను కొట్టటం కూడా జరుగుతోంది. ముత్యాల నాగయ్య అనే ఆర్టీంగుకార్మికుని ఒక ఇనస్పెక్టరు బూటుకాలితో రొమ్ముమీద తన్నేడు.

ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకొని స్థానికాధికారుల చర్యలను అరికట్టాలని కార్మికసంఘంవారు తీర్మానించారు.

కరువుభత్యం పెంచాలి

ఏప్రిల్ 25 వ కాకినాడ మున్సిపల్ పనివారలసంఘ ప్రథమ వార్షికసమావేశం జరిగింది జీవితనిర్వాహణ దుర్భరంగా ఉన్నందున జీతా లెక్కువచేయాలనీ, కరువుభత్యం ఎక్కువగా ఇవ్వాలనీ, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యాన చౌకడిపో లేర్పాటు చేయాలనీ, కార్మికుల విద్యాభివృద్ధికై తగు సౌకర్యాలు కల్గించాలనీ, జాతీయ నాయకుల్ని విడుదలచేయాలనీ ఆ సమావేశంలో తీర్మానించారు. ఉరికంబాలకు గురియైన కయ్యూరు కామ్రేడ్సుయొక్క, కార్మికోద్యమంకోసం కృషిచేస్తూ అసువులగోల్పోయిన కామ్రేడ్ పర్వతనేని యొక్క ఆశయసిద్ధికై పనిచేస్తామని శపథంచేశారు.

బెజవాడలో రెల్వే కార్మికుల సభ

యం. అండ్ యస్. యం. రైల్వే పనివారల సంఘం బెజవాడ బ్రాంచిఆధ్వర్యాన ఏప్రిల్ 24వ తేదీ సాయంత్రం ఎ. ఎస్. రాజుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది కరువు భత్యం సంపాదించుకోటానికికార్మికులుఅవలంబించాల్సినపద్ధతుల్ని గురించి కామ్రేడ్స్ యస్. రాఘవయ్య, వి. నరసింహమూర్తి గారలు మాట్లాడారు.

ర్వేల్వేఫెడరేషన్ కోరినట్లు కరువుభత్యాన్ని ఎక్కువ చేయాలనీ, రాయబారాలలోనే కాలం గడుపుతున్న ఫెడరేషన్ నాయకత్వాన్ని నిరసిస్తూ తీర్మానించారు కరువు భత్యంకోసం తీవ్రాందోళన చేయాలని కార్మికుల్ని హెచ్చరించారు. రైల్వేడాక్టర్లకు ప్రైవేటు ప్రాక్టీసుచేసుకొనే అనుమతి ఇవ్వవద్దని డాక్టర్లు రోగుల యెడ చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, తీర్మానించారు.

కరువుభత్యంకై కార్మికులు ఆందోళన చేయాలి

ఆంధ్రరాష్ట్ర మ్యునిసిపల్ పనివారల సంఘ కార్యదర్శి, యల్. వి రత్నంగారు యిలా వ్రాస్తున్నారు.

ముప్పైవేలమంది కార్మికులు ఆంధ్రదేశంలో మ్యునిసిపాలిటీల్లోనూ, లోకల్ బోర్డుల్లోనూ పనిచేస్తున్నారు.

ఈ 30 వేలమంది శానిటరీ, లైటింగు, వాటరు, రోడ్లు మరమ్మతు మొదలైనవాటిల్లోనూ, వర్కుషాపుల్లోనూ దేశరక్షణాదృష్టితో, విసుగు విరామం లేకుండా పనిచేయాల్సి ఉంది.

ఇంత ప్రాముఖ్యస్థానాన్ని ఆక్రమించిన కార్మికుల యిబ్బందులను తొలగించటానికి ప్రభుత్వం యేమాత్రమూ శ్రద్ధ చూపటంలేదు స్థానికాధికారులు "దేశరక్షణ" మాటే మరచిపోయి చీటికి మాటికి కార్మికులను రెచ్చగొట్టు చర్యల నవలంబిస్తుంటే, ప్రభుత్వం జోక్యం కల్పించుకోటం లేదు.

కార్మికుల ఆందోళనాఫలితంగా మద్రాసు ప్రభుత్వం అంగీకరించిన రు. 4-8-0 కరువుభత్యాన్ని సమ్మెల ద్వారానే తృప్తి కల్గిస్తేనేగాని స్థానికాధికారులు అమలు పరచలేదు ధరలు మరీ విపరీతంగా పెరిగిపోయాయని 1943 జనవరిలో రు. 4-8-0 నుంచి 6-8-0 లకు కరువుభత్యం పెంచితే, ఒక్క కాకినాడలోమినహా మరెక్కడా యీ అలవెన్సు యివ్వటమే లేదు. ఎన్ని పార్లు చెప్పుతున్నా, స్థానికాధికారులు ససేమిరా అంటున్నారు ప్రభుత్వం వెంటనే కనీసం రు. 6-8-0 యుద్ధ అలవెన్సు ప్రతిచోటా అమలుపర్చాలి అమలు పర్చునట్లు కార్మికులంతా సభలూ, సమావేశాలూ, పిటీషన్లద్వారా తీవ్రాందోళన చేయాలి.

చేనేతకార్మికుల విజయం

వెంకటగిరిలో రెండువేలకు పైగా నేతమగ్గాలున్నాయి. యుద్ధానికి పూర్వం 30 నెంబరు సుద్ద 16 గజాల నేతకు రెండురూపాయలు, 40 నెంబరు గుడ్డకు రెండున్నర రూపాయలు ఇచ్చేవారు యుద్ధం మూలంగా జీవితావసరవస్తువులధరలు విపరీతంగా పెరగడం వల్ల, ఇచ్చేకూలి చాలక రేటు హెచ్చించాలని కార్మికులు కోరారు కాని వ్యాపారస్థులు అంగీకరించలేదు. పైపెచ్చు నూలుయివ్వటమే ఆపివేశారు. కార్మికులలో తీవ్రఅసంతృప్తి రేకెత్తింది. ఈ పరిస్థితుల్ని చక్కబర్చటంకోసం స్థానిక కమ్యూనిస్టు కమిటీవారు కార్మికుల బహిరంగసభ ఏర్పాటుచేశారు. సభాస్థలానికి 10 మంది యజమానులనుకూడా పిలిపించారు.

కార్మికుల అసంతృప్తినీ, ఐకమత్యాన్నీ చూచి కంగారు పడుతున్న యజమానులు, దోపిడీలూ, దౌర్జన్యాలూ జరగకుండాకూలీలు హామీయిస్తే కూలి హెచ్చిస్తామన్నారు. కార్మికులు హామీయివ్వడానికి అంగీకరించారు. యజమానులు లోగడ కూలిరేటు కంటె ఒకరూపాయి హెచ్చించారు.

దీనితో కార్మికుల - యజమానుల మధ్య జరిగిన తగాదాలు అంతరించాయి.

వెంటనే చిల్లరవ్యాపారస్థుల సమావేశం జరిపారు. జీవితావసర వస్తువులను కంట్రోలుధర కివ్వాల్సిన అవసరాన్ని గురించి చెప్పారు. కార్మికులఐకమత్యాన్ని చూచిన వర్తకులు కంట్రోలుధరలకే వస్తువుల నమ్మటానికి అంగీకరించారు. ఈ విధంగా వెంకటగిరి కార్మికులు ఐక్యత విజయపరంపరలనుసాధిస్తున్నారు.

ఆహారసమస్యపై బెంగాలు ప్రజలకృషి

ఢక్కా జిల్లా మొన్న మొన్నటివరకు హిందూ మహమ్మదీయ కొట్లాటలకు కేంద్రం. బెంగాల్ పార్వర్డుబ్లాకుకు ఈ జిల్లాలోనే బలం యెక్కువ.

కాని, యిటీవల ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజలు సాగించే తీవ్ర కృషివల్ల ఈ జిల్లా పూర్తిగా మారిపోయింది. జిల్లాయందలి అన్ని పట్టణాలలోను, అనేక గ్రామాలలోను ఆహార కమిటీలు ఏర్పడ్డాయి. అన్ని మతాలకు చెందిన ప్రజా పార్టీల ప్రతినిధులు ఈ కమిటీలలో ఉన్నారు. ఆహార పదార్థాల కరువువల్ల పంచమాంగదళానికి బలం చేకూరుతుంది. కాబట్టి ఈ సమస్యను తామే స్వయంగా పరిష్కరించుకోడానికి యీ పార్టీలన్నీ ముందుకొచ్చాయి.

గత కొద్ది రోజులలో ప్రభుత్వం ధరల కంట్రోలును రద్దుపరచడంవల్ల బియ్యం మార్కెట్లో దొరకకుండా మాయమయ్యాయి. ఈ పరిస్థితివల్ల వివిధ పార్టీల ఐక్యత ద్విగుణీకృతమయింది.

హిందూ మహమ్మదీయ మతకలహాలకు పుట్టినిల్లయిన ఢక్కా నగరంలో సుమారు ఈ ఆహార కమిటీలు ఏర్పడి పనిచేస్తున్నాయి. వీటిలో హిందూ మహమ్మదీయ జాతీయసంస్థలన్నింటికి చెందిన ప్రతినిధులు సభ్యులు.నగరంలోవున్న చిన్న వ్యాపారస్తులందరూ యీ కమిటీలతో సహకారంచేస్తున్నారు. తద్వారా వారుతమ హక్కుల్ని కూడా సాధించుకొంటున్నారు.జిల్లా అంతటిలోను యిట్టి ఆహారకమిటీలు 200 కు పైగా వున్నాయి.

10,000 మంది హిందూ - ముస్లిములు

మార్చి 28 వ తారీకున ఢక్కా జిల్లా ఆహారపదార్థ మహాసభ ఢక్కా. బార్ లైబ్రరీ హాలులో అద్భుతంగా జరిగింది జిల్లాయందలి వివిధ స్థానిక కమిటీల తరపున ప్రతినిధులు వచ్చారు. వీరుగాక, ముస్లింపార్టీ లన్నిటి తరపున, వర్తకుల తరపున, ఉపాధ్యాయుల తరపున, మహిళా సంఘాల తరపున, కార్మిక సంఘాల తరపున, రైతు సంఘాల తరపున కమ్యూనిస్టు పార్టీ తరపున - మొత్తం 11 ప్రజా సంస్థల తరపున ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభకు పదివేలమంది వచ్చారు. ఈ నగరంలో ఇంత పెద్ద బహిరంగ సభ యిదివరకెన్నడు జరుగలేదు. సుమారు 1000 మంది హిందూ - మహమ్మదీయ స్త్రీలు హాజరయారు. వందలకొద్దీ మహమ్మదీయ స్త్రీలు బురఖాలతో గూర్చొని, తదేక దీక్షతో వింటున్నారు

బియ్యం వగైరా ఆహార పదార్థాలను మార్కెట్టుకు తెప్పించి చౌకగా అమ్మించడానికి కొన్ని మార్గాలు సూచిస్తూ తీర్మానాలు గావించబడ్డాయి. భూమిలేని వ్యవసాయ కూలీలకు అనుమతి పత్రాలిచ్చి, వారిచే సిల్హెట్ జిల్లాలో ఉన్న బంజరు భూముల్ని సాగుచేయిస్తే, సుమారు 50 లక్షల మణుగుల బియ్యం లభించుతాయని తీర్మానించారు.

మనోనిబ్బరం, ఆత్మ విశ్వాసం

ఢక్కా ఆహార కమిటీ ఎంత బలీయమైన ప్రజాసంస్థగా వృద్ధిచెందిందంటే, 3500 మణుగుల బియ్యాన్ని అమ్మే బాధ్యత ఆకమిటీకి ఈయబడింది. ఈ బియ్యం దుకాణదారుల ద్వారా రేషన్ కార్డుల సహాయంతో, అమ్మించుతున్నారు.

ఈ విజయాలవల్ల ప్రజలలో మనోనిబ్బరం, ఆత్మవిశ్వాసం, ఏర్పడ్డాయి. ప్రజలంతా సంఘీభావంతో ముందుకు వస్తే, ఆహార పదార్థాలు తిండి దొంగల కొట్లలోనుండి నడిచివస్తాయని అందరూ తెలుసుకొంటున్నారు. లూటీలు చేయవలసిందని పురిగొల్పే వ్యక్తులు ప్రజల శ్రేయస్సును కోరేవారుకారనీ, ప్రజలకు వారు శత్రువులనీ, చూడగలుగుతున్నారు.

లూటీ తప్పించారు

నాడియా జిల్లాలో కృష్ణనగర్ ఒక పట్టణం. మార్చి 25 వ తారీఖున దాదాపు 1000 మంది ప్రజలు ఆకలికి తాళలేక, కర్రలు, గడ్డపారలు ధరించి, ఒక పెద్ద బియ్యపు కొట్టును లూటీ చేయడానికి సిద్ధంగా వున్నారు. పట్టణమంతా హత్యాకాండకు గురి కాబోతూంది. అట్టి స్థితిలో అఖిల పార్టీ కమిటీ, కమ్యూనిస్టు పార్టీ, తక్షణమే రంగంలో ప్రవేశించి, వాలంటీర్ల ద్వారా లూటీ జరగకుండా కాపాడారు. వెంటనే ఆహార కమిటీ ప్రజలందరి సహకారంతో 40 మణుగుల బియ్యంతెచ్చి, 1500 మంది ప్రజలకు కంట్రోలు ధరలకు అమ్మించింది. లూటిని ఆపుచేయడంవల్ల ప్రజలకు తిండి లభించింది. లూటీ జరిగియున్నట్లయితే, తుపాకి గుండ్లకు ఎరకావలసి వచ్చేది.

నిల్వ వ్యాపారస్తుల భార్యలు ముందుకొచ్చారు.

మైమెన్‌సింగ్ జిల్లాలో షేర్‌పూర్, నలిత్‌బారి, బంగ్రామ్ అనేచోట్ల ధాన్యం పుష్కలంగా పండుతాయి. కాని యిక్కడకూడా ధరల కంట్రోలు రద్దు చేయబడింది. అందువల్ల నిల్వ వ్యాపారస్తులు పండిన ధాన్యాన్నంతటినీ కొని, దాచేశారు. మార్చి 17 వ తేదీని షేర్పూరుకు సమీపంలో వున్న 2 గ్రామాలలో ప్రజలు లూటీలకు సిద్ధమయారు. కాని, కమ్యూనిస్టులు నివారించారు. ఇట్టి పరిస్థితులలో అకస్మాత్తుగా బియ్యం ధర మణుగు రు 10 నుండి రు 17 లకు హెచ్చించబడింది. ప్రజలు ఆవేశపూరితులైవున్నారు. మళ్ళీ ఏ నిమిషంలోనైనా లూటీ జరిగేటట్లు ఉంది.

పట్టణంలోవున్న కమ్యూనిస్టు యువతులు వెంటనే ముందుకొచ్చి, 100 మంది స్త్రీలను సమీకరించి పట్టణంలోకి తీసుకొచ్చారు. చేతులలో పనిముట్లను పుచ్చుకొని, ముఖాలకు బురఖాలను వేసుకొని యీ స్త్రీలు ఉద్రేకపూరితులైన ప్రజల్ని సంబోధిస్తూ లూటీ చేయవద్దని ప్రార్థించారు. నిల్వ వ్యాపారస్థుల్ని సంబోధిస్తూ, ఆహార కమిటీలతో సహకారం చేయవలసిందనీ, ప్రజలకు సహాయపడుతూ తమ శ్రేయస్సుకై పాటుపడవలసిందనీ హెచ్చరించారు.

ఈ ప్రజా సమీకరణలో నిల్వ వ్యాపారస్థుల భార్యలు, తల్లులు, అక్కచెల్లెండ్రు చేరారు. లూటీలవల్ల తమ భర్తలకు, తమ యిండ్లకు ఎంత ముప్పు వాటిల్లుతుందో వారు తెలుసుకున్నారు. ఈ ప్రజా సమీకరణకు, నాయకత్వం వహించిన మహిళా ఆత్మరక్షణ సమితివారి కార్యాలయానికి నిల్వ వ్యాపారస్థుల స్త్రీలెంతోమంది వచ్చి చేరుతున్నారు.

బోగ్రాలో ప్రజా విజయం

బోగ్రాలో నిల్వ వ్యాపారస్థులు బియ్యాన్ని నిల్వచేసి, ప్రజలకు విడుదల చేయడంలేదు. ప్రభుత్వంచే నియమించబడిన కంట్రాక్టర్లు సరుకు విపరీతంగా కొని, బయటి జిల్లాలకు రవానా చేస్తున్నారు. ప్రజలు అర్ధాకలితో ఎండిపోతున్నారు. ఒక వారంలో 3చోట్ల సంతలు లూటీ చేయబడ్డాయి. వెంటనే పోలీసులు ప్రజలమీద దాడి ప్రారంభించారు. ఆహార కమిటీచే పంపబడిన వాలంటీర్లు సంతలకెళ్ళి, లూటీలవల్ల వచ్చే నష్టాన్నిగురించి బోధించి, ఆహార కమిటీని బలపరచేటట్లు చేయగలిగారు.

★ మన రాజకీయాలు

మనం యిప్పుడైనా ఐక్యతతో చేతులు కలపవద్దా?

భారతదేశంపట్ల సామ్రాజ్యవాదు లవలంబిస్తున్న [illegible] మిత్రరాజ్యప్రజలు స్వాతంత్ర్యపోరాటాని కెంత హాని కలిగిస్తుతోందో బ్రిటిషు, అమెరికన్, ప్రజలు గ్రహిస్తున్నారు. బ్రిటిష్ లేబరుపార్టీకి అనుబంధ శాఖ [illegible] స్కాటిష్ కోఆపరేటివ్‌పార్టీ, ఏప్రిల్ 25 వ తేదీని సమావేశమై, భారతదేశంవంటి వలసదేశాలకు అట్లాంటిక్ చార్టరును వర్తింపజేయకపోవడం సరికాదని తీర్మానించింది. బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్యాన్ని గుర్తించి, అన్ని జాతీయపార్టీలతో కూడిన జాతీయప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు జాతీయ నాయకులతో [illegible] ప్రారంభించవలసిందని [illegible] సమావేశమైన [illegible] తీర్మానించింది. గ్రేట్‌బ్రిటన్‌యొక్క [illegible] సమావేశంలో కూడా అట్టి తీర్మానమే చేయబడింది. [illegible] అనే సుప్రసిద్ధ [illegible] ఏప్రిల్ 28 వ [illegible] "ఈరోజున మాపార్లమెంటు మాజావట్టిపోయివుంది. బ్రిటిష్ స్త్రీ పురుషులలో యీ రోజున ఎంత మానసిక పరివర్తనం కలిగిందో పార్లమెంటుతెలియజేయదు." అన్నారు. [illegible] సమావేశమైన [illegible] లేబర్‌పార్టీ కూడా భారతదేశ స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని ఏకగ్రీవంగా బ్రిటిష్‌ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

ఆత్మ సంతృప్తి

కాని, బ్రిటిష్‌ప్రజల ఈ ఆందోళన బ్రిటిష్ విరంకుశాధికారులలో [illegible] తీసుకురావడంలేదు. [illegible] తమకూ తాము [illegible] దాతవర్యంగా [illegible] వీడుసంతోషిస్తున్నారు; [illegible] మురిసిపోతున్నారు; [illegible] ఆటంకం కలుగదని కుదుటపడ్డారు. అంతేకాని, భారతీయుల స్వాతంత్ర్య విపానమ అణచ యత్నించడంలో, దేశరక్షణకు తాము ఏవిధంగా ఆటంకం కలిగిస్తున్నారో తెలుసుకోవడం [illegible] జాతీయప్రభుత్వాన్ని ఏరాటు [illegible] వల్ల, అపఖ్యాతులైన ప్రజాసామాన్యంలో ఎంతటి నిరుత్సాహం, అసమ్మతీ, వ్యాపించిందో [illegible] అసంతృప్తి విరంకుశదేశాన్ని పాపిష్టి పెనుమూకాలకు ఆహుతి చేస్తుందనే [illegible] నిరంకుశాధికారులకు కలగడంలేదు.

కొత్త ఆర్డినెన్సు

నిర్బంధాలను గురించి యిటీవల ఫెడరల్‌కోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం, ఎట్టి విచారణ లేకుండా [illegible] నిర్బంధింపబడిన సుమారు 0000 మంది [illegible] గాంధీజీ మొదలైన కాంగ్రెసు నాయకులతో సహా, విడుదల చేయవలసి యుండె. కాని, ప్రభుత్వదృష్టిలో వారి విడుదల దేశరక్షణకు భంగకరం. ప్రజలదృష్టిలో వారి విడుదల దేశరక్షణ కెంతో [illegible] ప్రజాభిప్రాయంతో విభిన్నం [illegible] తాము పోసంకల్పించుకున్న ఇండియాప్రభుత్వం, ఒక్క ఆర్డినెన్సు సహాయంతో దేశరక్షణ చట్టాన్ని మార్చివేసింది. సుమారు 4 సంవత్సరాలుగాతాము గావించిన చట్ట విరుద్ధ చర్యలపట్ల నమ్మకము [illegible] పోకుండా వేసుకోడానికి ఇండియాప్రభుత్వంగావించిన యీ ప్రయత్నం చూస్తే జాలి కలుగుతుంది. బ్రిటిష్ చట్టం ప్రకారం,బ్రిటిష్ ప్రభుత్వంచే నియమించబడిన ఒక బ్రిటిష్ జడ్జి, ఇండియా ప్రభుత్వపు న్యాయ విరుద్ధ [illegible] తీర్పు చెబితే, తమ చర్యను [illegible] ఆర్డినెన్సు జారీచేయడం [illegible] కమ్యూనిస్టు [illegible] సెలవులవల్ల పార్లమెంటు సమావేశం [illegible] ఇండియాప్రభుత్వపు న్యాయ విరుద్ధ పరిపాలన లోకానికి వెల్లడికావడం ప్రభుత్వంయొక్క అదృష్టమే. లేకుంటే, ఇండియా ప్రభుత్వం ఇంతవరకూ గావించిన పొరపాట్లను కప్పిపుచ్చడానికి మరో కొత్త శాసనం తీసుకురావడాన్ని పార్లమెంటులో ఛాలెంజ్ చేయకుండా ఉండేవారమా?" లిబరల్ పార్టీపత్రిక "మా ఛస్టర్ గార్డియన్" యీవిషయమై సంపాదకీయం రాస్తూ, ఇండియా ప్రభుత్వం న్యాయ శాస్త్రానికి కట్టుబడి పరిపాలన సాగించడం ఉచితమని సలహా యిచ్చింది.

ఫిలిప్సు రాయబారం

భారతదేశ పరిస్థితుల్ని గురించి వివరంగా తెలుసుకునేందుకు అమెరికా ప్రభుత్వం ఫిలిప్సు అనే రాయబారిని పంపింది. ఇతడు దేశంలోని వివిధపార్టీల నాయకుల్ని కలుసుకొని, వారితో సంప్రదించాడు. కాని జైలులోవున్న గాంధీజీ మొదలైన కాంగ్రెసు నాయకుల్ని సందర్శించడానికి ఇండియాప్రభుత్వం అనుమతి విరాకరించింది దీన్నిబట్టి, బ్రిటిష్‌నిరంకుశాధికార వర్గమే భారతదేశంలో ప్రతిష్టంభనను కొనసాగించుతున్నారని అమెరికన్ ప్రజలు తప్పక గ్రహించుతారు. సంప్రదింపులకే అవకాశమీయని ఇండియా ప్రభుత్వం వివిధపార్టీలమధ్య ఐక్యతను కోరుటలేదని స్పష్టంగా తెలుసుకుంటారు. "న్యూయార్కు పోస్" అను అమెరికన్ పత్రిక దీన్నిగురించి వ్యాఖ్యానిస్తూ, "ఫిలిప్సు నెహ్రూ సందర్శించితేను, గాంధీతోను, స్వయంగా మాట్లాడనివ్వని తన విధానం ఆశ్చర్యకర్తలను [illegible] నిరాకరించింది."

కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

"చికాగో టైమ్సు" కూడా ఇండియా ప్రభుత్వ వర్యకు చింతించింది. "న్యూయార్కు టైమ్సు" ప్రచురింపబడిన ఒక వ్యాసంలో, బ్రిటిష్‌ప్రభుత్వం యిదివరకే భారతీయుల విశ్వాసాన్ని కోల్పోయిందనీ, ఇప్పుడు అమెరికన్ రాయబారికి సహితం భారతీయుల ప్రత్రిక నాయకుల్ని చూచే అవకాశం ఈయకపోవడం వల్ల అవిశ్వాసం తిరిగి రాదనీ, తెలియజేసింది. అట్టి అనుమతి నిరాకరించడంవల్ల లాభం కలుగకపోవడం రూఢీ; అనుమతించి యున్నట్లయితే ప్రయోజనం ఉండి ఉండవచ్చునని ఆవ్యాసంలోఉంది. "పాల్ మాల్" అనే పత్రిక, "జపాన్ ప్రమాదం తాత్కాలికంగా పోయినట్లుపైకి కనబడుతున్నంత మాత్రాన బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ సమస్యను వేగంగా పరిష్కరించనవసరం లేదనుకోవడం భావ్యమేనా?" అని ప్రశ్నించింది.

దక్షిణాఫ్రికా బిల్లు: ఇండియాప్రభుత్వం

దక్షిణాఫ్రికాలో భారతీయుల ఆస్తి హక్కుల్ని నిరోధిస్తూ గావించబడిన బిల్లుకు వ్యతిరేకంగా ఇండియాలో అన్ని రాజకీయ పార్టీలు, ఐక్యకంఠంతో ఆందోళన చేశాయి అయినప్పటికీ, బిల్లు శాసనం అయింది. కాని, ఇండియా ప్రభుత్వం బ్రహ్మాండమైన యీప్రజా ఐక్యతను గుర్తించక తప్పింది కాదు. ఏప్రిల్ 27 వ తేదీన వెలువడిన ప్రభుత్వ ప్రకటనలో యీ క్రింది విధంగా ఉంది: "ఇండియాప్రభుత్వం ఈవార్త విని ఎంతైనా విచారించింది .... ఈశాసనం చాలా ఆక్రమం, అనవసరం, అనీ, దాన్ని ప్రవేశపెట్టడానికి ఇది సమయం కాదనీ, ఇండియాలో భారతీయులు ఏకగ్రీవంగా నిరసించారు. ఈ అభిప్రాయంతో ఇండియా ప్రభుత్వం పూర్తిగా ఏకీభవించుతోంది." నిరంకుశాధికారవర్గం ప్రజాభిప్రాయాన్ని గుర్తించినందుకు సంతోషించవలసిందే. కాని, ఇది చాలదు. ప్రభుత్వం తరపున దక్షిణాఫ్రికాలో ఉన్న ఇండియా ఏజంటును తక్షణమే పిలువవలసియుంది. ముస్లింలీగ్ మహాసభ సూచించినట్లు, భారత శాసన సభలో యిటీవల ఆమోదించబడిన రెసిప్రాసిటీ బిల్లును పురస్కరించుకొని, దక్షిణాఫ్రికా ప్రభుత్వంమీద ప్రతీకారచర్యకు పూనుకోవలసి ఉంది. ఈబిల్లు దక్షిణాఫ్రికా శాసనసభలో చర్చించబడుతూన్నప్పుడు 17 కార్మికసంస్థలు సమావేశమై, బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానాలు గావించాయి. భారతదేశ యుద్ధకృషిని యీబిల్లు కుంటుపరుస్తుందనీ, దక్షిణాఫ్రికాలో ఉన్న హైకమీషనరును వెంటనే వెనక్కు పిలువవలసిందనీ, హెచ్చరించాయి. శాసన సభలో మెంబర్లుగా వున్న ముగ్గురు నీగ్రో ప్రముఖులు బిల్లును ఖండించారు. ఫాసిజాన్నెదుర్కోవడానికి అన్నిదేశాల ప్రజల మధ్య ఐక్యత ఎంత అవసరమో ఉద్రేకపూరితంగా ఉపన్యసించారు.

మోమీన్లు, అహరార్లు

ఈవిధంగా సామ్రాజ్యవాదులు గుడ్డివంతా దేశంలోని ప్రమాదస్థితిని రోజురోజుకూ తీవ్రతరం చేస్తూంటే, యిటు మన దేశభక్తులైనా మేల్కొని, సంపూర్ణమైన ఐక్యతతో ముందుకుపోవద్దా? కాని, అట్టి సూచన కనబడ్డంలేదు. అఖిలభారత ముస్లింలీగ్ ఐక్యతయొక్క అవసరాన్ని గ్రహించి కూడా, కారవతో జాతీయప్రభుత్వ నిర్మాణాని కవసరమైన ఎట్టిచర్య తీసుకోలేదు. గాంధీజీ విడుదలకై ఆందోళన చేయడానికి బదులు, గాంధీజీయే తనకెందుకు జాబు రాయకూడదని జిన్నా భీష్మించుకొని కూర్చున్నాడు. ఏప్రిల్ 28 వ తేదీని ఢిల్లీలో సమావేశమైన అఖిలభారత మోమీన్ మహాసభ (మహమ్మదీయులలో ఒక తెగ) గాంధీజీ మొదలైన కాంగ్రెసునాయకుల్ని విడుదల చేసి, రాజకీయ ప్రతిష్టంభనను అంతమొందించాలని కోరింది. భావి భారత రాజ్యాంగంలో వివిధరాష్ట్రాలకు అధరణీయా స్వేచ్ఛ ఉండాలనీ, కేంద్రప్రభుత్వానికి ఏయే అధికారాలుండాలో యీ వివిధరాష్ట్రాలు ఏకగ్రీవంగా నిర్ణయించినప్పుడే కేంద్రప్రభుత్వాని కవి సంక్రమించాలనీ, తీర్మానించింది. ఈవిధంగా పాకిస్తాన్ నినాదమందలి ముఖ్యసూత్రాన్ని మోమీన్లు అంగీకరిస్తున్నారు. కాని, ముస్లింలీగ్ వెనుక ప్రజాబాహుళ్యం లేదనీ, పాకిస్తాన్ లభిస్తే దేశానికి మహోపద్రవం సంభవిస్తుందనీ, మోమీన్ మహాసభాధ్యక్షుడు ఉపన్యసించాడు. ఇది ముస్లింలీగ్‌తో వాగ్వాదం తప్ప మరొకటి కాదు.

సంయుక్తపరగణాల అహరార్లు (మహమ్మదీయులలో మరొకతెగ) షహరాన్పూర్‌లో సమావేశమైనప్పుడు, మౌలానా గులాం గౌస్ తన అధ్యక్షోపన్యాసంలో హిందువులు హిందూరాజ్యంకొరకు కృషిచేస్తే, మహమ్మదీయులు మహమ్మదీయ రాజ్యంకొరకు కృషిచేయవలసి వస్తుందన్నారు. ముస్లింలీగ్‌కూ, అహరార్లకూ, గల భేదాన్ని వివరిస్తూ అతడిలా చెప్పాడు. "మొదట విదేశీయుల్ని వెడలగొట్టి, తరవాత అధికారాన్ని లాక్కోవాలని లీగ్ అంటుంది మొదట లాక్కొని, తరవాత విదేశీయుల్ని వెడలగొడదాం అని అహరార్లు అంటారు" కాంగ్రెసు ఒక్క ముస్లింలీగ్‌తోనే రాజీపడాలని ప్రయత్నించిందగాని, ఇతర మహమ్మదీయ సంస్థలతో ఎందుకు రాజీపడరాదని అతడు ప్రశ్నించాడు. ఇతరపార్టీలతో ఐక్యత అవసరమేనని అంగీకరించినప్పటికీ, ఐక్యతకు కావలసిన కార్యక్రమమేదీ అతడు సూచించలేదు.

హిందూ నాయకులు

హిందూమహాసభ నాయకులుకూడా నిరర్థకవాదనే అవలంబిస్తున్నారు. పంజాబురాష్ట్ర హిందువుల సమావేశం [illegible] ఉపన్యసిస్తూ, హిందువుల [illegible] శక్తికలిగి [illegible] సిద్ధంగా వున్నారని హెచ్చరించాడు. [illegible] సమావేశమైన అఖండ భారత్ మహాసభలో [illegible] ఉపన్యసిస్తూ, "మన రక్తనాళాల్లో [illegible] రక్తపుబొట్టు మిగిలేవరకూ పాకిస్తాన్‌ను [illegible] సలనివ్వ" మని శపథంచేశాడు. నేషనలిస్టుటిగ్ [illegible] వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు [illegible] క్రింద సమావేశమై, పాకిస్తాన్‌ను ఏమాత్రం [illegible] కూడదని హెచ్చరించింది. అధికారవర్గం [illegible] కాంగ్రెసు, ముస్లింలీగ్‌లు లేకపోయినప్పటికీ, [illegible] అను చేసుకోవలసిందని ప్రాధేయపడింది. [illegible] రాజేంద్రప్రసాదమూర్తిలుకూడా [illegible] వివరించలేకపోయాయి [illegible] సంతృప్తి పడు [illegible] మొత్తంమీద, అన్ని పార్టీలవారు ఐక్యత [illegible] గుర్తిస్తున్నారు. కాని, వాగ్వాదాలతో కాలం [illegible] చేసి, సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని బలపరుస్తు [illegible].

ముగింపు

ఈ వివిధపార్టీల నాయకులు దేశానికి [illegible] విపత్తును ఇప్పుడైనా గుర్తించరా? సామ్రాజ్యవాదుల నిరంకుశ పరిపాలనే దీనికి [illegible] చేయడానికి ఇప్పుడైనా చేతులు కలపరా? ఆహారపదార్థాల కరువు ప్రజాసామాన్యాన్ని [illegible] పురిగొల్పుతూంటే, వారిని తుపాకిగుండ్లు [illegible] టూంటే, ఈ నాయకులు కన్నుమూసుకొని [illegible] కోర్కెలకై వాదు తంటాల వద్దం న్యాయము [illegible] పాసిస్టు ప్రమాదంవల్ల దేశానికి ఎంతముప్పు [illegible] ఉందో ఇప్పుడైనా వీరు గుర్తించవద్దా?

కాని, ఏసంస్థ నాయకులూ గుర్తించకపోతే [illegible] ప్రజలే ముందుకొచ్చి, తమ దేశానికి సంభవించిన విపత్తు ఎంత ప్రమాదకరంగా పరిణమించగలదో తెలుసుకోవాలి. వివిధజాతుల స్వయంనిర్ణయాధికారాన్ని గుర్తించుతూ, కాంగ్రెసు నాయకుల విడుదలకై ఐక్యంగా ఆందోళన చేయాలి. ఇది తప్ప మరో మార్గం లేదు.

✓ రాయలసీమ కరువు నివారణ దినం

మే 10 వ తేదీని జరపాలి.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వంగూరి ప్రసాదరావుగారు బెజవాడనుండి ఈ క్రింది విజ్ఞప్తిని చేస్తున్నారు:

రాయలసీమలో కరువు బాధితులకు సహాయం చేయటం ఆంధ్రమహాజనుల అందరి బాధ్యతయై ఉన్నది రాయలసీమ కరువు నివారణకై ఆందోళన చేయటకూ, కరువునిధిని వసూలు చేయుటకూ మే 10-5-43 న కరువు నివారణ దినముగా జరుపుటకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం నిర్ణయించింది. ఆరోజున రైతు సంఘ వర్కర్లు, యితర ప్రజాసంస్థల సహాయంతో కరువునిధిని వసూలుచేయాలి. డబ్బు ధాన్యం, అపరాలు, బట్టలు, మందులు, పాలడబ్బాలు మొదలైన వగైరా జీవితావసర వస్తువులను వసూలుచేసి, రాష్ట్రరైతుసంఘం ఆఫీసుకు పంపాలి. వీరైనచోట్ల బహిరంగసభలు జరిపి, కరువునివారణకై యివ్వబడ్డ సూచనలను అమలు జరపాలని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలి వాటి కాపీలను జిల్లా సంఘాలకు పంపాలి.

ఈ ఒక్కరోజేకాక, ప్రతిదినం పోయినచోట్లల్లా కరువునివారణనిధిని వసూలు చేస్తూ వుండాలి ఉదారులగు ఆంధ్రసోదరులు కరువు నిధికి విరివిగా విరాళాలు యివ్వాలనీ, రాయలసీమ ప్రజలకు సహాయం చేయాలనీ కోరుతున్నాము. విరాళాలను చెరుకూరి పంపించవలెను. ఆఫీసు మాచవరం, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం బెజవాడకు పంపగోర్తాము.

ఉజ్వల భవిష్యత్తువైపు వెళ్తోంది కృష్ణాజిల్లా మహిళాసంఘం

— కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

కృష్ణాజిల్లా మహిళాసంఘమైదవ సమావేశం, దివి తాలూకా నాదెళ్లవారి పాలెంలో ఏప్రిల్ 25, 26 తారీఖులలో జరిగింది. రాకపోక సౌకర్యాలకు చాల కష్టమయినా, జిల్లాకు ఒక మూల అయినప్పటికీ, 150 మంది ప్రతినిధులుగను, సుమారు మూడు నాలుగు వందలమంది ప్రేక్షకులుగను, స్త్రీలు సమావేశమయ్యారు. హాజరైనవారిలో దరిద్ర రైతు స్త్రీల నుండి, కూలి చేసుకొని జీవించే స్త్రీలవరకున్నారు. యువకులేగాక, చాలమంది స్త్రీలు 35 యేండ్లను మించినవారు కూడ హాజరయ్యారు, కొద్దిమంది బాగా వయసుచెల్లిన స్త్రీలుకూడ హాజరయ్యారు. ముఖ్యంగా గమనించాలనిన విషయాలు ఏమంటే, ఈ స్త్రీల దరు సమావేశ వర్ణనము, తీర్మానాలను అర్థంచేసుకోడానికి చూపిన శ్రద్ధ, సమావేశ పనులకోసం, స్త్రీసంఘ పనిలోను, వారందరూ చూపెట్టిన శ్రద్ధ.

ప్రతినిధుల సమావేశం

25 వ తేదీన ప్రతినిధుల సమావేశం, ఉదయం 8.30 గంటలకు ఆరంభమయింది. అనేక ముఖ్యతీర్మానాలను చర్చించి బహిరంగసభముందు పెట్టడానికి తయారుచేశారు. నూతనసంవత్సరానికి కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నాక సాయంకాలం 5 గంటలకు ప్రతినిధుల సమావేశం పూర్తి అయింది. ప్రతినిధుల సమావేశంలో ముఖ్యంగా గమనించవలసిన విషయం, తీర్మానాలను ఉపపాదించినవారు బలపరిచినవారు ఇరువురూ, తీర్మానాలలోని విషయాలను, ఒకటి తరువాత ఒకటి చక్కగా వివరించి చెప్పారు. మామూలుగ సమావేశాలలో, ఉపపాదించిన తీర్మానాలకూ, దానిపై గాదించే ఉపన్యాసానికి సంబంధం లేకుండడం తరచు జరుగుతుంది. ఈ సమావేశంలో అలా జరుగకపోవడం, వీరి అధ్వర్యం క్రింద స్త్రీ ఉద్యమం ఎంతో ముందుకు పోగలదనే విశ్వాసం, ఆనందం, కలిగించుతుంది.

బుర్రకథ

రాత్రి 10 గంటలకు గుంటూరు మహిళాసంఘ సభ్యులు, మోటూరి ఉదయం, మరియిరువురు స్త్రీలు, బుర్రకథ చెప్పారు. చైనాలో జపాను సైనికుల అమానుష కార్యాలను సమావేశమయిన జనులందరికి మనస్సులో నాటుకపోయేటట్లు చేశారు. చైనా స్త్రీలు జపాను సైనికులను ఎదుర్కొని చంపడానికి, ఎన్ని ఉపాయాలు పన్నేదీ, ఎంత త్యాగానికైన ఎలా తయారయ్యేది చెప్పారు. హాజరయిన 1600 మంది స్త్రీలు, 600 మంది పురుషులుకూడ రెండుగంటలసేపు, కదలక మెదలక ఏకాగ్రతతో కథను వినడం చూడవలసిన దృశ్యం. స్థానికసమస్యలపై కథలను వ్రాసి బుర్రకథ చెప్పితే ప్రజా చైతన్యానికి ఇవి ఎంతతోడ్పడేది కన్నులకు కట్టినట్లయింది.

ఊరేగింపు: శిశు ప్రదర్శనం

26 వ తేదీ ఉదయం, 300 మంది స్త్రీలు 9 గంటలకు ఊరేగింపులో పాల్గొన్నారు. స్త్రీసంఘ జెండా "స్వాతంత్ర్యం, శాంతి, అభ్యుదయం" అనే నినాదాలు గల జెండాను, కామ్రేడ్ లీల ఎగురవేసింది.

తరువాత శిశు ప్రదర్శనం జరిగింది 26 మంది శిశువుల ఆరోగ్యం, తూకం పరిశీలించబడింది. ఇరువురు మాత్రం, ఉండవలసిన బరువుకన్న ఎక్కువగావుంది, మొదటి రెండు బహుమానాలను పొందారు. మరి నలుగురు ఉండవలసినంత బరువుమాత్రం వుండినారు. మరియొక ఆరుగురికి సామాన్య ఆరోగ్యం, 14 గురికి అనారోగ్యం ఉన్నట్లు డాక్టరుగారు నిర్ణయించారు. భారతదేశ ప్రజల ఆర్థికదుస్థితి, పరాధీనస్థితి ఫలితమే ఇది అని వేరే చెప్పనవసరం లేదు. పిల్లలకు ఎట్టి పాలివ్వాలి, ఏరీతిగా వారి ఆరోగ్యం, తల్లుల ఆరోగ్యం కాపాడుకోవాలో ఉపన్యాసాలిచ్చారు.

ప్రసవ సమయమందు తీసుకోవలసిన జాగ్రత్తలు, శిశు సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ గూర్చి ఆరోగ్య పటాలు, పోస్టర్లు, చూపించబడ్డాయి. రాత్రి మ్యాజిక్ లాంతరుద్వారా కూడ ఈవిషయాలే బోధించబడ్డాయి.

శిశు ప్రదర్శనం, శిశు సంరక్షణ, గూర్చి ఆరోగ్య సంరక్షణలగూర్చి పోస్టరుప్రదర్శనం, మాజిక్‌లాంతరు ప్రదర్శనం, స్త్రీల కెంతో ఉపయోగకారి. స్త్రీసంఘ సమావేశాలలో వీనిని ఏర్పాటుచేయడం ఎంతో సమంజసంగా ఉంది ముందు ముందు, ఇవి తప్పక ప్రతి మహిళాసంఘ సమావేశానికి, మహిళాసంఘ ఆఫీసులలోను ఒకభాగమైపోతాయని ఆశించవచ్చు.

బాలసంఘం

గ్రామ బాలసంఘంవారు బుర్రకథ చెప్పారు. అంత చిన్న బాలురు అంత చక్కగా బుర్రకథ చెప్పడం వచ్చినవారందరికి ఆశ్చర్యం గొల్పింది. ఆంధ్రుల భవిష్యత్తు ఎంత ఉచ్ఛస్థితికి తీసుకుపోగల్గిందీ, భావి సంతానం, స్వాతంత్ర్య శాంతి అభ్యుదయాలకు ఏలాగు పాటుబడడానికి కృతనిశ్చయులౌతున్నదీ, ఇది తెలియజేస్తుంది.

విమానదాడి రక్షణ ప్రదర్శనం

విమానదాడి రక్షణ ప్రదర్శనం, స్త్రీలు స్వయంగా గావించి చూపారు. స్టిరపు పంపుతో మండుతూవున్న గడ్డిని ఆర్పివేయడం, బట్టలకు నిప్పంటుకుంటే ఏరీతిగా నేలమీద బడి దొర్లవలసింది. పొగతో నిండిన గదిలోనుండి స్పృహతప్పినవారిని రక్షించడం, మేడపైనుండి త్రాడు సహాయంతో కిందికి దిగడం, త్రాడు సహాయంతో స్పృహతప్పిన వ్యక్తిని మేడపైనుండి కిందికి దింపడం ప్రదర్శించారు. స్త్రీలకూ, వచ్చినపురుషులకు, వీనిగూర్చి కొంత జ్ఞానం కల్గజేయగలిగారు.

బహిరంగ సమావేశం

సాయంత్రం 5 గంటలకు మహాసభ ప్రారంభమైంది. శ్రీమతి మానంపాటి శారదగారు తన ఆహ్వానోపన్యాసంలో, మహాసభ ఏర్పాట్లు ఏరీతిగా చేసింది చెప్పారు. 30 గ్రామాలలో ప్రచారంచేశారు మహిళా సభయొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సభకు కావలసిన వస్తువులకు ఈ గ్రామాలలోని స్త్రీలు ప్రత్యేకశ్రద్ధవహించి, సుమారు 100 లు. 7 బస్తాల బియ్యం, తూమెడు పెసలు, కూరలు, కారం, చింతపండు, విస్తళ్ళు, సరఫరాచేశారు ఇది స్త్రీలకు మహిళాసంఘాల యెడల ఉన్న అనక్తిని, సంఘాభివృద్ధిని తెలియజేస్తూవుంది. సమావేశ ఏర్పాటులకు బాలసంఘం ఎంతో సహకారం చేసిందని వారి సేవను పొగిడారు.

శ్రీమతి దర్శి సుభద్రమ్మ తన ప్రారంభోపన్యాసంలోనూ, శ్రీమతి మానికొండ సూర్యావతి తన అధ్యక్షోపన్యాసంలోనూ, ప్రస్తుతపు అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను వివరించి, స్త్రీలను ఎదుర్కొంటూన్న ఆహారసమస్య, సాంఘిక ఇక్కట్టులు, వీనిని ఏరీతిని పరిష్కరించాల్సిందీ, దానికి స్త్రీసంఘాలు ఎలా కృషి చేయాల్సిందీ, వివరించారు.

తీర్మానాలు

ప్రతినిధుల సమావేశంలో ప్యాసయిన ఈ క్రింది విషయాలపై తీర్మానాలు ఆమోదించబడ్డాయి దేశంలోని రాజకీయ ప్రతిష్టంభనను తొలగించి జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరుచుకోడానికి చేయాల్సిన పనిని గూర్చి: హిందూ లా సవరణ చట్టాన్ని. స్త్రీలకు పురుషులతోపాటు అన్ని విషయాలలో సమాన హక్కులు ఇచ్చేటట్లు సవరించి అసెంబ్లీలో త్వరగా అంగీకరింపజేయడానికి కృషి. ఆహారపదార్థాలను ఏరీతిగా ఉపయోగించుకోవలసిందీ. శిశుపోషణలో తీసుకోవలసిన జాగ్రత్తగూర్చి. ప్రసూతి సహాయం గూర్చి, మరుగుదొడ్లగూర్చి, స్త్రీ సంఘాల సభివృద్ధి పర్చడానికి ప్రచారకుల దళాన్ని యేర్పాటుచేయడం, 25 మంది స్త్రీలు పూర్తిగా తమ కాలమంతా దీనికే వినియోగించేటట్లు చేయడం, శిక్షణశిబిరాలేర్పాటు చేయడం, వీని అవసరం తెల్పే తీర్మానం, కయ్యూరు కామ్రేడ్సుపై ఒకతీర్మానం, సోవియటు, చీనా స్త్రీలకు అభినందనా లర్పించుచూ మరియొక తీర్మానంచేశారు.

ఈ సమావేశం, ఈతీర్మానాలు, కృష్ణాజిల్లామహిళాసంఘం బాల్యావస్థనుదాటి, ఉజ్వల భవిష్యత్తువైపు వెళ్ళుతున్నట్లు చాటుతున్నాయి. స్త్రీసంఘం, స్త్రీల నిత్యజీవనానికి అవసరమైన ఒక భాగమైపోయింది.

కొత్త సంవత్సరానికి శ్రీమతి మానికొండ సూర్యావతిగారు అధ్యక్షురాలుగను, శ్రీమతి వెల్లంకి అన్నపూర్ణమ్మగారు కార్యదర్శిగను, శ్రీమతి యలమంచిలి కమలమ్మగారు సహాయ కార్యదర్శిగను, ఎన్నుకోబడ్డారు వీరుగాక మరి 8 గురు కార్యనిర్వాహకవర్గ సభ్యురాండ్రుగా ఎన్నుకోబడి, మరి ముగ్గురిని కోఆప్టు చేసుకోడానికి కార్యనిర్వాహకవర్గానికి అధికారం ఈయబడింది.

జమీన్ రైతు పచ్చిఅబద్ధాలు

9-4-43 జమీన్ రైతు పత్రికలో, మేము కొన్ని అవమానకర షరతులకు ఒప్పుకొని 28-3-43 తేదీన నాయుడుపేటలో యువకమహాసభ జరిపామని ప్రకటించింది. మేము పతవిషయమై కల్పించుకున్నది లేదు. అనుమతి కోరలేదు ఎలాంటి షరతులకు ఒప్పుకోలేదు అలాంటప్పుడు యిటువంటి పచ్చి అబద్ధాలు వ్రాయడంలో వారి ఉద్దేశ్యం అందరికీ విదితమే. పైగా చెప్పే అబద్ధాలలోగూడ తెలివి అగుపడదు. కలెక్టరు గాంధీజీ విడుదలను కోరుటకు అంగీకరించారట. మిగతా నాయకుల విడుదల కోరుటకు అంగీకరించలేదట, అంటే, ప్రభుత్వానికి గాంధీజీ విడుదల కోరుట యిష్టమన్నమాట. అంతరంగిక చర్చలకు సి ఐ.డి ని రానివ్వమన్నారు, వారిని రానివ్వలేదు. సభ రాత్రి 8 గంటలలోపుగా పూర్తి చెయ్యడానికి ఒప్పుకొన్నామట. రాత్రి 9½ గంటలవరకు సభ జరిగిందనేవిషయం యీయముకాకు తెలియునా?

ఇలాంటి అబద్ధాలు రాయడానికి, యీయముకా జంకలేదంటే వీరిపతనం ఎంతవరకుపోయిందో తెలుస్తుంది.

ఇట్లు,
చెరువు శ్రీనివాసులు
ఆహ్వానసంఘ కా. వ. సభ్యుడు
గూడూరు డివిజన్ యువజన సంఘం

★ అభ్యుదయ రచయితల బహిరంగసభలు

గతనెల 18 వ తేదీని ఏలూరులో స్థానిక ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ బి వి. సింగరాచార్య గారు అధ్యక్షత వహించారు అనేక రచయితలు, పురప్రముఖులు వచ్చారు.

మొట్టమొదట శ్రీ సెట్టి ఈశ్వరరావ్‌గారు (విజయనగరం) ఉపన్యసిస్తూ, వీరేశలింగం, గిడుగు, గురజాడవారల ఆశయాలనే పైకి మననంచేస్తూ, కొందరు పెడతోవలు తొక్కి, దేశకాలపాత్రలతో సంబంధం లేకుండా, నేటి మన సాహిత్యరంగంలో ఉష్ట్రపక్షివిధానాన్ని అనుసరించడం వివరించారు అభివృద్ధి నిరోధక సాహిత్యాన్ని తిరస్కరించడం, అభ్యుదయ సాహిత్యాన్ని ప్రోత్సహించడం మన విధి అని చెప్పారు.

తరువాత ఒక స్థానిక రచయిత సిపాయిమీనా, హిట్లరిజం మొదలయిన విషయాలనుగురించి, సభికుల హృదయాలను ఊచే రచనలను చదివారు. శ్రీ జి. కోటయ్య, శ్రీ పరకాల పట్టాభిరామారావుగార్లు తమ రచనల్ని ఎంతో ఉత్తేజకరంగా చదివి వినిపించారు.

శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ, సాహిత్యం సంఘ నుండి ఉత్పత్తి అయేదేనని అభ్యుదయ రచయితల నమ్మిక అన్నారు. గత ప్రపంచ యుద్ధం తరువాత అభ్యుదయ రచయితలు తమ సాహిత్యకృషిలో సాధ్యమైనంతవరకు ప్రజా సన్నిహితంగా వుండాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు వీరిలో గొప్ప రచయితలు లేకపోతే లేకపోవచ్చు గాని, 'నవ్యకవుల' కంటె వీరి దృక్పథం ఎంతో విశాలమైనదని చెప్పాలి.

తరువాత శ్రీ తాపీ మోహనరావుగారుపన్యసిస్తూ సమాజోపయోగం కోసమే సాహిత్యాదికళలు పుట్టాయి. అభ్యుదయ రచయితలు సమాజాభివృద్ధికి, దివ్య భవిష్యత్తుకు దారితీయడానికి సారస్వతాన్ని ఒక ముఖ్యసాధనంగా తయారుచేయవలసివుంటుందని చెప్పారు.

ఉత్తమకళ

శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు ఉపన్యసిస్తూ ఇరవై సంవత్సరాలకుపూర్వం ఆంధ్రసారస్వత సంఘం, పూర్వ గ్రాంథికభాష నేటి గ్రంథాల్లో కూడా ఉండాలనేదన్నారు. అతర్వాత నవ్యసాహిత్య పరిషత్తు భావానికనుకూలమైన వ్యావహారిక భాషను బలపరచి కొత్త దారి తొక్కిందన్నారు.

"మానవసంఘంలోని ఒడుదుడుకులను చూసిన కవి; వాటిసమన ఎదుట మాటల్లో ప్రతిబింబింప జేస్తున్నారు అదే సాహిత్యకళ. సంఘోన్నతికై తోడ్పడేదే ఉత్తమకళ అని అందరూ అంగీకరిస్తారు. మన దేశం యొక్క అవసరాలు, అభ్యున్నతి దృష్టిలో పెట్టుకొని రచనలు సాగించాలన్నారు.

అంతటితో ఆనాటిసభ ముగిసింది.

మరునాడు మధ్యాహ్నమూ, సాయంత్రమూ రచయితల గోష్ఠి జరిగింది శ్రీ సింగరాచార్య, శ్రీ సామవేదం జానకీరామశర్మ మొదలైనవారు తమ రచనలను చదివి వినిపించారు. వీరిద్దరూ సంఘసభ్యులుగాచేరారు.

వీరులపాడులో

గతనెల 22 వ తేదీ రాత్రి వీరులపాడు గ్రామంలో నందిగామ తాలూకా అభ్యుదయ రచయితల సంఘ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ భాస్కరరావుగారు అధ్యక్షత వహించారు.

మొట్టమొదట శ్రీ వట్టికొండ రామకోటయ్యగారు తాను రచించిన కొన్ని గీతాలను చదివి వినిపించారు. 'కరువు' అన్న వారి గీతం ఇప్పుడుదేశంలోని ఆహారపదార్థాల కరువు ఎంత భీభత్సంగావుందో కళ్ళకు కట్టినట్లు చిత్రించింది బావ రామలింగయ్య, సూర సత్యనారాయణ, యస్. వి. సుబ్బారావు, శ్రీమతి వట్టికొండ విశాలాక్షి గార్లు తమగీతాలను ఎంతో ఉత్తేజకరంగా చదివి వినిపించారు. శ్రీ సెట్టి ఈశ్వరరావు, వి. వి. శివయ్య, చదలవాడ పిచ్చయ్యగార్లు ఉపన్యాసాలిచ్చారు. సారస్వతంయొక్క విధులు, ఇంతవరకు తెలుగు సారస్వతం ఏ యే పోకడలు పోయింది వీరు చెప్పారు. తన కాలాన్ని చిత్రించవలసిన కర్తవ్యం కవిదన్నారు. ఆనాటి సంఘటనలు కవి హృదయాన్ని కూడా స్పందింపజేస్తేనేఇది సాధ్యమౌతుంది, తనచుట్టూవున్న సమాజాన్ని విడిచి కవి ఎక్కడికోపోతే, కవి తన ధర్మాన్ని మరచినవాడవుతాడు. కవి ఎప్పుడూ సంఘానికి ముందుండి, మార్గదర్శకుడుగా వుండాలి ఈ ఆశయంతోనే అభ్యుదయ రచయితల సంఘం పనిచేయ నిశ్చయించుకొన్నారు.

ఏలూరులోను, వీరులపాడులోను జరిగిన సభలు, వాటిలో కనబడిన ఉత్సాహం, సానుభూతి చూస్తుంటే ఆంధ్రదేశంలో "ప్రజాసారస్వతా"నికి ఎంత గొప్ప భవిష్యత్తుందో స్పష్టమవుతుంది.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Bezwada.

END OF ISSUE